ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 15, జులై 2026 | 16 పేజీలు

# చెదురుతున్న అన్నదాత ఆశలు

## మొహం చాటేసిన వర్షాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వరుణ దేవుడు కరుణించడం లేదు. వర్షాలు మొహం చాటేసాయి. అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. మృగశిర, ఆరుద్ర కార్తె లు ముగిశాయి. పునర్వసు కార్తె కొనసాగుతుంది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో అన్నదాత ఆశలు నీరు గారుతున్నాయి. వానాకాలం వరి సాగు ముందుకు సాగుతుందా అనే సందేహం కలుగుతుంది. రైతన్న ఆశలు చెదిరిపోతున్నాయి.

2వ పేజీలో...

- పడిపోనున్న వానాకాలం వరి సాగు
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతన్న దృష్టి
- వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక
- కొనసాగుతున్న బోర్లు, వ్యవసాయ బావుల నిర్మాణం
- అన్నదాతకు తప్పని అవస్థలు



# పర్యాటక గుమ్మం ఖమ్మం

- కొత్త శోభతో హరిత భవన్
- రూ.40 కోట్లతో నిర్మాణం..
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ
- సచివాలయంలో మంత్రి సమీక్ష..
- మంత్రి జూపల్లికి లేఖ రాసిన తుమ్మల..
- నిధులు వెంటనే మంజూరుకు విజ్ఞప్తి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లాను రాష్ట్ర పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. “ఖమ్మం జిల్లా పర్యాటక గుమ్మంగా శరవేగంగా రూపుదిద్దుకుంటుంది. ఇక్కడి పర్యాటక, ఆతిథ్య మౌలిక సదు పాయాల కొరతను ప్రతిపాదిత హరిత భవన్ పూర్తిగా తీరు స్తుందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతజౌళిశాఖల మంత్రి తుమ్మల అన్నారు. లకారంపార్క్ సమీపంలో నిర్మించనున్న హరిత భవన్ ప్రాజెక్టుపై మంగళవారం సచివాల యంలో ఆయన అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

2వ పేజీలో...





2వ పేజీలో...

# గంజాయి హాట్‌స్పాట్స్‌పై.. ప్రత్యేక నిఘా

- ప్రాపర్టీ కేసుల డిటెక్షన్ పెంచాలి
- ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి
- నెలవారి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, జూలై 14 ప్రభాతవార్త

ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, శాస్త్రీయ ఆధారాలతో పటిష్ఠ మైన దర్యాప్తు నిర్వహించి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. మంగళవారం నాడు పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతలు,

# పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి



16వ పేజీలో...

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేసి అభియోగపత్రాన్ని నిర్ణీత గడువులోగా న్యాయస్థానంలో సమర్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్

# చెదురుతున్న అన్నదాత ఆశలు

## మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రంలో 20 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలంలో పంటల సాగుకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేసి ప్రకటించారు. కానీ వర్షా బావ పరిస్థితుల కారణంగా అంచనాలు తారుమారు అవుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారుల ప్రణాళికల ప్రకారం 50 శాతం మేరకు పంటల సాగు పడిపోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక కూడా పంపింది. ఈ క్రమంలోనే గ్రామస్థాయి నుంచి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రైతు వేదికల్లో సదస్సులను నిర్వహించి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచిస్తు న్నారు. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా ఇదే విషయాన్ని రైతులకు స్పష్టం చేస్తున్నారు. భూగర్భ నీటి మట్టం తగ్గిపోయింది. గత మూడు రోజులుగా ఎండలు పెరిగాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మరింత ఎండలు పెరిగే అవకాశం లేకపోలేదు. దీంతో భూగర్భ నీటిమట్టం మరింత తగ్గి వానాకాలం వ్యవసాయ పనులు కొనసాగించాలన్న అన్నదాతకు భారంగా తయారైంది. తప్పని పరిస్థితుల్లో బోర్లు, వ్యవసాయ బావులను నిర్మిస్తున్నారు. ఒక్కొక్క రైతు సుమారు లక్ష రూపాయలు వరకు ఖర్చు చేసి బోర్లు, వ్యవసాయ బావులను నిర్మిస్తుండ డంతో పెట్టుబడి మరింత పెరుగుతుంది. అయినా సరే వ్యవసాయమే జీవనాధారమైన అన్నదాత వెనకడుగు వేయకుండా పెట్టుబడులు పెరుగుతున్నప్పటికీ పంటల సాగుకు ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే బోర్లు, బావులు కింద నారుమళ్లు పోశారు. వర్షాలు కురవకపోవడంతో నాట్లు వేస్తే పరిస్థితి ఏంటా అని అయోమయం చెందుతున్నారు. గత సంవత్సరం వానాకాలంలో ఉమ్మడి జిల్లాలో వరి సాగు ఈసారి సగం ఎకరాలు తగ్గే పరిస్థితి కనిపిస్తుంది. బోర్లు, బావుల కింద తప్పితే సాగర్ ఎడమ కాలువ కింద వరి సాగు చేసే పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రంలో పంటలు వేసేందుకు అనువైన సమయం ముగియ వచ్చింది. దీంతో ఆరుతడి పంటలు సాగు చేయనున్నారు. పప్పు, చిరుధాన్యాలు, నూనె గింజలు, వేరుశనగ, పెసలు, కందులు, సజ్జలు తదితర ఆరుతడి పంటలు సాగు చేయాలి. ఎల్ నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు అగ్రి, ఉద్యాన వర్సిటీలు, వాతావరణ శాఖ, జిల్లా కలెక్టర్ల సమన్వయంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే సమగ్ర ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తుంది. జిల్లా, మండల స్థాయిలో ఎరువులు ఇతర వ్యవసాయ ఇన్పుట్లను తగినంతగా నిల్వచేసి క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే పనిలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే పోసిన నారుమళ్ల ఎండిపోతున్నాయి. ప్రాజెక్టుల్లో కూడా ఆశించిన స్థాయిలో నీరు లేదు. వర్షాలు కురుస్తాయని ఆశలు కనిపించడం లేదు. రాష్ట్రంలోని 17 జిల్లాలలో భూగర్భ నీటి మట్టాలు భారీగా పడిపోయాయి.

ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించి ప్రభుత్వము మూడు దశల్లో కంటింజెన్సీ ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రథమ దశ ప్రణాళిక ఈనెల 15 నుంచి అమలు చేయను న్నారు. వర్షపాతం పరిగణలోకి తీసుకొని జూలై 30 నుంచి ఆగస్టు 15 వరకు పరిస్థితులను అంచనా వేసి తదుపరి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు చేయనున్నారు. రైతులు రెండు పర్యాయాలు దుక్కులు దున్ని ఉంచారు. వర్షాలు కురిస్తే నాట్లు వేసే పనులు ప్రారంభించాలని ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువ శాతం వరి సాగు చేస్తారు. ఆ తర్వాత పత్తి పంట సాగు చేస్తారు. రెండు మూడు రోజులుగా కాస్తున్న ఎండలను చూసి రైతులు బెంబేలెత్తుతున్నారు. వర్షాలు కురుస్తాయా అనే సందేహం వారి నుండి వ్యక్తం అవుతుంది. విత్తనాలు, ఎరువులు అన్ని సిద్ధం చేసి ఉంచుకున్నారు. ఎల్ నినో ప్రభావంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాత కొట్టుమిట్టాడుతున్నారు.

# పర్యాటక గుమ్మం“ ఖమ్మం..

## మొదటి పేజీ తరువాయి..



**“హరిత హోటల్ కాదు.. హరిత భవన్“**

సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు లకారంపార్క్ పరిసర ప్రాంతాల్లో సుమారు 5 ఎకరాల విశాలమైన స్థలంలో నిర్మించనున్న ఆధునిక హోటల్ ప్రణాళికను మంత్రి తుమ్మలకు సమగ్రంగా వివరించారు. ప్రతిపాదిత నిర్మాణానికి తొలుత ఖీహరిత హోటల్ఖీ అని పేరు పెట్టగా.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా “దీనిని హరిత భవన్‌గా మార్చండి“ అని మంత్రి తుమ్మల సూచించారు.

**“వెంటనే ప్రతిపాదనలు తీసుకురండి“**

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.40 కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు మంత్రికి వివరించగా.. “సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించండి. అవి అందిన వెంటనే పరిపాలనా అనుమతిని త్వరితగతిన మంజూరు చేస్తాం. ప్రజలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదు“ అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, కన్సల్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి జూపల్లికి తుమ్మల లేఖ..**

సత్వర నిధులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల జూపల్లిని కోరారు. జిల్లా అభివృద్ధి పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకుంటూ.. జూలై 14న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. హోన్‌బుల్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేఖ రాశారు. అందులో.. “తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నియమించిన కన్సల్టెంట్ ఈ ప్రాజెక్టుకు తాత్కాలిక అంచనా వ్యయాన్ని రూ.40 కోట్లుగా సమర్పించారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం హరిత భవన్ ఏర్పాటు కోసం 5 ఎకరాల భూమిని గుర్తించి కేటాయించిందని పేర్కొన్నారు.

**“ఖమ్మం జిల్లా ముఖచిత్రమే మారుతుంది“ జూపల్లికి విజ్ఞప్తి“**

జిల్లాకు వచ్చే పర్యాటకులు, భక్తులు, వాణిజ్య సందర్శకులు, అధికారులకు ఈ భవన్ నాణ్యమైన వసతి కల్పించడంతో పాటు.. సదస్సులు, సమావేశాలు తదితర కార్యక్రమాలకు అత్యుత్తమ వేదికగా ఉపయోగపడుతుంది“ అని లేఖలో మంత్రి తుమ్మల వివరించారు. జిల్లా అభివృద్ధే ధ్యేయంగా “ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతపై మంజూరు (శాంక్షన్) ఇవ్వాలని, టెండర్ల ప్రక్రియను చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలని“ మంత్రి జూపల్లి కృష్ణారావును ఆయన కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లా నిజమైన అర్థంలో రాష్ట్ర పర్యాటక గుమ్మంగా వెలుగొందుతుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనండి

**ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేసి బి ఎల్ వో లకు అందజేయాలి**

**ఫారం ఇవ్వకపోతే ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది**

**కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు**

కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:

ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి ఓటర్లు పాల్గొని విజయవంతం చేయాలని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు కోరారు. మంగళవారం పింజరమడుగు గ్రామంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు రాంబాబు పలు సూచనలు చేశారు. బి ఎల్ వో లు ఇంటింటికి ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారం ను వివరాలతో నింపిన తర్వాత తిరిగి బిఎల్ఓ లకు విధిగా అందజేయాలని కోరారు. అట్టి ఫారం ఇవ్వకపోతే ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. బి ఎల్ వో లకు ఓటర్లు, బిఎల్ఎలు సహకరించి కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని రాంబాబు కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుగులోత్ బాషా, మాజీ సర్పంచ్ లకావత్ మాన్సింగ్, ఉపసర్పంచ్ విన్నజ నాగభూషణం, ఏపూరి వసంతరావు, పగడారపు వెంకటేశ్వర్లు, బిఎల్ఏ పుట్టల వెంకటేష్, గుగులోత్ ఉపేందర్, బిఎల్ ఓ గంపల చిలకమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.




# గంజాయి హాట్‌స్పాట్స్‌పై ప్రత్యేక నిఘా

## మొదటి పేజీ తరువాయి..

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ...కేసుల విచారణలో జాప్యం సహించబోమని హెచ్చరిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0, ఈసాక్ష్య, నాట్‌గ్రిడ్ వంటి సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగించి కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు గంజాయి హాట్‌స్పాట్స్‌ను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ర్యాపిడ్ డ్రగ్ టెస్ట్ కిట్లతో పరీక్షలు నిర్వహించి నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే అక్రమ మద్యం, జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర దాడులు నిర్వహించాలని సూచించారు. ప్రాపర్టీ కేసులను ప్రాధాన్యతగా తీసుకుని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలతో త్వరితగతిన ఛేదించి దొంగిలించిన సొత్తును బాధితులకు అప్పగించాలని సూచించారు. వాహన తనిఖీలు, రాత్రి పెట్రోలింగ్, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ రోడీషీటర్లు, హిస్టరీషీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులు, జైలు నుంచి విడుదలైన వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, డయల్100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర సహాయం అందించాలని ఆదేశించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కామేపల్లి పీహెచ్సీలో ఆపరేషన్ థియేటర్, మీటింగ్ హాల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు,రైతు సంఘం నాయకులు డిమాండ్**

కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం నాయకుల బృం దం సందర్శించారు. వైద్య శాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. అనం తరం ఆయా సంఘాల జిల్లా, డివిజన్, మండల నాయకులు మెరుగు సత్యనారాయణ, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు, బాదావత్ శ్రీను మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ ధియే టర్, మీటింగ్ హాల్ లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీ పడున్నాయని అంటున్నారు కానీ ఇక్కడ చూస్తే సౌకర్యాలు సక్రమంగా లేవని వారు అన్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వాలు సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా వైద్యశాల చుట్టూ ప్రహరీ మంజూరు చేసి నిర్మించాలని కోరారు. మెయిం టెనెన్స్ గ్రాంటును కూడా ప్రభుత్వం వైద్యశాలకు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంజయ్య, మంగీలాల్, రాయల నరేష్, ఉప్పతల వెంకన్న, కనికరపు వీరస్వామి, మేడ నాగేశ్వరావు, చింతల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పోస్టులతో పాటు నర్సులు పోస్టులు భర్తీ చేయాలి

పెనుబల్లి, జులై 14,ప్రభాతవార్త.



పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ పోస్టులతో పాటు నర్సులు పోస్టులు భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. మంగళవారం పెనుబల్లి మండల సిపిఎం కమిటీ సభ్యుల బృందం వైద్యశాలను సందర్శించి ఆసుపత్రిలో ని ఇన్ పేషెంట్ వార్డులో ఉన్న రోగులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల ప్రధాన వైద్యుడు కే. కిరణ్ కుమార్ ని కలుసుకొని ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వైద్యశాలలో 20 మంది వైద్యులకు గాను ఏడుగురు మాత్రమే వైద్యశాలలో పని చేస్తున్నారని, గైనకాలజీ విభాగానికి సంబంధించిన వైద్యురాలు మహిళలకు, గర్భిణీలకు అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రోగ నిర్ధారణ కొరకు రోగుల రక్త నమూనాలు సేకరించి మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ, ప్లేట్లెట్స్ కౌంటింగ్ మిషన్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 12 మంది ఉండాల్సి న సగం మంది మాత్రమే ఉన్నాయని మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల మాట్లాడుతూ నిత్యం 500 మంది వరకు వైద్య సేవలు కోసం వస్తున్న రోగులకు సరిపడా డాక్టర్ను ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నర్సు లు పోస్టులు సగానికి పైగా ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రిలోకి వైద్య సేవలు మార్చిన సరిపడ వైద్యుల ను నియమించకపోవడం ప్రభుత్వం ప్రజారోగ్యంపై నిరక్ష్య వైఖరి కనిపిస్తోందన్నారు. పూర్తిస్థాయిలో ఆసుపత్రిలో సిబ్బంది ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమల అరుణ ప్రతాప్, కండే సత్యం, చిలకా రామచంద్రు, తడకమళ్ళ చిరంజీవి, వడ్డేపల్లి రవీంద్ర, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు ఐటీడీఏ గోల్డెన్ ఛాన్స్

వరల్డ్ యూత్ స్కిల్ డేలో ఉచిత శిక్షణలకు దరఖాస్తుల ఆహ్వానం

నేటి నుండి ఐటీడీఏ గిరిజన భవనంలో దరఖాస్తుల స్వీకరణ : పీవో

భద్రాచలం, జూలై 14 (ప్రభాతవార్త):

నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సు, ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐఏఎస్ తెలిపారు. అర్హులైన గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. భద్రాచలం, ఇల్లందు వైటీసీలు, అశ్వారావుపేట గిరిజన భవనంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్,



కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్, వేర్‌హౌస్ సూపర్వైజర్, గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, మల్టీ స్కిల్ టెక్నీషియన్, సోలార్ పంప్ టెక్నీషియన్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, బ్యూటీ థెరపిస్ట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్‌ఫోలియో మేకప్ ఆర్టిస్ట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, విద్యార్హత పత్రాలతో ఈ నెల 15వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం గిరిజన భవనంలో హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 7993102529 నంబర్‌ను సంప్రదించాలని పీవో బి. రాహుల్ తెలిపారు

## వాసిరెడ్డి వెంకటేశ్వర్లును పరామర్శించిన మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు

ఏన్కూరు,జులై 14, ప్రభాత వార్త :

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వ ర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని పి.ఎన్.వి..ఎస్ ప్రసాద్ ఆర్థోపెడిక్ ప్రైవేట్ హాస్పటల్ లో చికి త్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత..ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు నామా నాగేశ్వరరావు ఫోన్‌లో వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి మరియు చికిత్స గురించి వివరా లను అడిగి తెలుసుకున్నారు. నామా నాగేశ్వరరావు..డాక్టర్ ప్రసాద్ తో ఫోన్ లో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అదేవిధంగా వెంకటేశ్వర్లు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో మ ళ్లీ చురుకుగా పాల్గొనాలని నామా నాగేశ్వరరావు ఆకాంక్షి ంచారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొనండి

కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు

కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:

ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి ఓటర్లు పాల్గొని విజయవంతం చేయాలని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు కోరారు. మంగళవారం పింజరమడుగు గ్రామంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు రాంబాబు పలు సూచనలు చేశారు. బి ఎల్ వో లు ఇంటింటికి ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారం ను వివరాలతో నింపిన తర్వాత తిరిగి బిఎల్ఓ లకు విధిగా అందజేయాలని కోరారు. అట్టి ఫారం ఇవ్వకపోతే ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. బి ఎల్ వో లకు ఓటర్లు, బిఎల్ఎలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాంబాబు కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుగులోత్ బాషా, మాజీ సర్పంచ్ లకావత్ మాన్సి ంగ్, ఉపసర్పంచ్ విన్నజ నాగభూషణం,ఏపూరి వసంతరావు, పగడారపు వెంకటేశ్వర్లు,బిఎల్ఏ పుట్టల వెంకటేష్, గుగులోత్ ఉపేందర్, బిఎల్ ఓ గంపల చిలకమ్మ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## సేవా భావంతో బాధ్యతలు నిర్వహించాలి

ఇన్స్రక్టర్స్ ఆయాల నియామక పత్రాలు అందజేసిన వైరా ఎమ్మెల్యే

కారేపల్లి జూలై 14 ప్రభాతవార్త

నూతనంగా ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ఎంపికైన ఇన్స్రక్టర్స్ ఆయాలు సేవాభావంతో బాధ్యతలు నిర్వహించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం సింగరేణి మండలంలో ఎంపికైన వారికి ఎమ్మెల్యే మండల విద్యాశాఖ అధికారి జయరాజు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను చిన్న వయస్సు నుంచే అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీప్రైమరీ ఇన్స్రక్టర్ల నియామకం ద్వారా చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు వారి మానసిక, సామాజిక, భావోద్వేగ మరియు శారీరక వికాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైనదిగా తీర్చిదిద్దుతూ తెలంగాణను విద్యా రంగంలో దేశానికి ఆదర్శంగా నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సింగరేణి మండలం లో ఎంపిక చేయబడిన విశ్వనాథపల్లి, పేరుపల్లి, టేకులగూడెంగ్రామాల పాఠశాలల ఎంపిక చేశారన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ తో మంచి బోధన మరియు వారినీ మంచిగా చూసుకోవాలని, ఈ ఉద్యోగాల్లో జీతాలు ముఖ్యం కాదని సేవభావం తో చేస్తున్న ఉద్యోగాలు అని ఎంపిక కాబడిన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సింగరేణి మండల కేంద్ర సర్పంచ్ మేదరి టోనీ, బీసీ సెల్ నాయకులు బోళ్ళ రమేష్, కిసాన్ సెల్ నాయకులు కడియాల సుధాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి అభ్యర్థులు పాల్గొన్నారు.






## హత్య కేసులో జీవిత ఖైదు.. పది వేలు జరిమానా

ప్రాసిక్యూషన్‌కు సహకరించిన అధికారులను

అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.** హత్య కేసులో వరంగల్ జిల్లా, ధర్మసాగర్ మండలం, పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన రాప్రోలు వెంకటేశ్వర్లు !! రాజు,32 సం,,కు జీవిత ఖైదు, 10 వేలరూపాయలు జరిమానా విధిస్తూ.. నాలుగోవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డా. జి.వి. మహేష్ నాథ్ తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2021 ఫిబ్రవరి 13 న రాత్రి సమయంలో ఖమ్మం నగరంలో వినోద్ థియేటర్ వద్ద ఓ వివహిత తో మాట్లాడుతున్న శీలం వెంకటేష్ అనే వ్యక్తిపై రాప్రోలు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పాత కక్ష పెంచుకొని హత్య చేసేందుకు కత్తి తో పొడిచి పారిపోయాడు. బాధితుడి బంధువు అయిన ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాపు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని న్యాయంస్థానంలో సమర్పించగా..వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన పోలీసు అధికారులకు, ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. స్వప్న, కోర్టు కానిస్టేబుల్ యం. రామకృష్ణ,కోర్టు.లైజన్ ఎస్సై శ్రీకాంత్, హోంగార్డ్ శ్రీనివాస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన కమిషనర్

కల్లూరు, జులై 14, ప్రభాతవార్త.



కల్లూరు లోని బాలికల గురుకుల కళాశాలను కల్లూరు కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సంక్షేమ వసతి గృహంలో మౌలిక వసతులు పరిశుభ్రత పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గను ఆదేశించారు. తనిఖీల లో భాగంగా భోజనశాల డ్రైనేజీ ఆటలు సురక్షి తమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు ను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ, గురుకుల కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించిన ముచ్చర్ల సర్పంచ్

కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళ వారం ఇంటిం టికి వెళ్లి ఎన్యు మరేషన్ ఫారా లను ఓటర్ల నుండి సేకరిం చారు. ఎస్ ఐ ఆర్ కార్యక్ర మంలో భాగంగా బి ఎల్ వో లు అందజేసిన ఫారాలను ఓటర్లు వివరాలు నింపిన తరువాత అట్టి ఫారా లను సర్పంచ్ వారి నుండి సేకరిం చారు. ఈనెల 24 లోగా ప్రతి ఓటరు ఎన్యుమ రేషన్ ఫారా లను బి ఎల్ ఓ లకు అందజే యాలని కోరా రు. అట్టి ఫారా లను అంద జేయనివారు అమూల్యమైన ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని సర్పంచ్ లూసి ఈ సందర్భంగా తెలియజేశారు.


**COURT NOTICE**

IN THE COURT OF THE HON"BLE AGENT TO GOVT. (Collector Court) AT భద్రాద్రి కొత్తగూడెం

O.S.NO. 338/2025 Between; Tejavath Ravi Kumar

Plaintiff And Tejavath Devi w/o, Ravi Kumar, 45Yrs. House wife, R/o, Gandhi Nagar, Nava Bharath, Palvoncha Mandal, Bhadradri Kothagudem Dist. ..Res Defendant COURT NOTICE

ఇందుములముగా, మీకు తెలియ జేయునది ఏమనగా, పైన కేసులో మీకు కోర్టు సమన్లు జరి చేయబడినవి అవి మీకు సాధారణ పద్ధతిలో అందజేయడం సాధ్యం కాలేదు/మీరు స్వీకరించలేదు. అందువల్ల గౌరవనీయ కోర్టు వారి అదేశాల మేరకు, ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది. కావున మీరు తేదీ 17.07.2026 మధ్యాహ్నం 3:00 గంటలకు కలెక్టర్ గారి కోర్టు నందు మీరు వ్యక్తి గతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావలెను. హాజరు కాకపోతే, మీ గైర్హాజరీలో చట్ట ప్రకారం తదుపరి చర్యలు తిసుకోబడతాయి.

Date : 15/7/2026, కొత్తగూడెం

ఇట్లు : **బోడ వినయ్ కుమార్**

**ధారావత్ రాధాకృష్ణ, అడ్వకేట్స్ కొత్తగూడెం, 9908719567**

# ఆదివాసీలు సాగు చేస్తున్న భూములు జోలికి వస్తే సహించేది లేదు

**టిఏజిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**

**మాజీ ఎంపీ మిడియం బాబురావు హెచ్చరిక**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

గత అనేక సంవత్సరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు వస్తే సహించేది లేదని టి ఏ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భద్రాచలం మాజీ ఎంపీ మీడియం బాబురావు హెచ్చరించారు మంగళవారం దుమ్ముగూడెం మండలం పెద్దబండిరేవు గ్రామ శివారులో గిరిజనులు సాగు చేస్తున్న భూములను పరిశీలించి సాగు భూములలో విత్తనాలు నాటారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ సాగు భూములు జోలికి వస్తే సహించేది లేదని ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాలు భూమి ఇవ్వాలని చట్టం చెబుతున్నప్పటికీ ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు వేధింపులు మానుకోకపోతే ఊరుకునేది లేదన్నారు అదేవిధంగా చర్ల మండలం సంబంధించిన కొండవాయి క్రమ ఆదివాసీలు కూడా అనేక సంవత్సరాల



నుండి సాగు చేస్తున్నారని వీరందరికీ అటవీ హక్కుల గుర్తించటం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు భవిష్యత్తులో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేపడుతావని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీ కృష్ణ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మర్మం చంద్రయ్య సోయం వీర్రాజు పాయం హరిబాబు సోయం కనకారావు రాము నూప ధర్మయ్య పర్శిక లక్ష్మయ్య పూణెం సమ్మక్క రాంబాయి తదితరులు పాల్గొన్నారు

## సర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**భద్రాచలం, ప్రభాతవార్త జూలై 14:**



ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ 2026 కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా నవీకరణ కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొం టున్న ఓటర్లకు పూర్తి సహాయం అందించేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. హెల్ప్‌డెస్క్‌లో కుటుంబ సభ్యులందరి ఎన్యూమరేషన్ ఫారాలు, తాజా కలర్ ఫోటోలు, ఓటరు గుర్తింపు కార్డు , ఆధార్ లేదా జనన ధృవీకరణ పత్రం, అవసరమైతే మరణ ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. అసలు పత్రాలు అందుబాటులో లేకపోయినా మొబైల్‌లోని డిజిటల్ లేదా స్కాన్ కాపీలు చూపించినా సరిపోతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జూలై 20 వరకు హెల్ప్‌డెస్క్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ స్థాయి అధికారిలకు అందజేయని ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓలకు సమర్పించిన ఓటర్ల పేర్లు మాత్రమే ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడతాయని, నినీలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా జాబితాలో ఉండవని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో సమర్పించి ఓటరు జాబితాలో పేరు కొనసాగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

# జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ తప్పని సరిగా అమలు చేయాలి

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పినపాక నియోజకవర్గ**

**ప్రధాన కార్యదర్శి బర్ల జోషి**

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50శాతం ఫీజు రాయితీ తప్పని సరిగా అమలు చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పినపాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బర్ల జోషి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల విద్యావనరుల కేంద్రం లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు జేవి రత్నం ఆదేశాల మేరకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు మండల విద్యాశాఖ అధికారి ఎదు సింహారాజుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జోషి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలుకావాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఫీజు రాయితీ అందేలా విద్యాశాఖ పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. వినతి పై స్పందించిన మండల విద్యాశాఖ అధికారి ఎదు సింహారాజు ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేసేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. త్వరలోనే మండలం లోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు దొంకన చంద్రశేఖర్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ సహాయ కార్యదర్శి సాంబరెడ్డి, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సభ్యులు నరసింహారెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా ఈసీ సభ్యులు రవి, సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, డి శ్రీనివాస్, కోటా రమేష్, రాంబాబు, చేతుల శ్రీనివాస్, సుధాకర్, ముజఫర్, కేసుపాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో వైభవంగా స్వామివారి కళ్యాణం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ



పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం మంగళవారం వైభవంగా జరిగింది స్వామి వారి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా పర్ణశాల దేవాలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు అందులో భాగంగా స్వామి వారికి అమ్మవారికి విశ్వక్షేనపూజ పుణ్యాహవచనం యోత్ర ధారణ కంకణ ధారణ యజ్ఞోపవీత ధారణ స్వామివారి అమ్మవారి ప్రవర్లు మధుపర్కములు మహా సంకల్పం మంగళాష్టకాలు శుభ సమయంలో జీలకర్ర బెల్లం మాంగల్యపూజ మాంగల్య ధారణ తదితర కార్యక్రమాలు ఆలయ వేద పండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు పర్ణశాల కు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో పర్ణశాల దేవాలయం మారుమ్రోగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు నరసింహాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**దుమ్ముగూడెం మండలంలో చిన్న సన్నకారు



రైతులకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా పీఎం జూద పథకం పనులు పూర్తి చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు దుమ్ముగూడెం మండలంలోని మారుమూల ప్రాంతాల్లో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మండల ఆదివాసి నాయకులు సర్పంచులతో కలిసి ఆయన మంగళవారం అధికారుల దృష్టికి విద్యుత్ సమస్యలను తీసుకువెళ్లారు ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూమండలంలోని సన్నకారు చిన్న రైతులు డీడీలు కట్టి చాలా కాలం అవుతున్నా ఇప్పటివరకు త్రీఫేస్ కరెంటు కనెక్షన్లు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమనికేంద్ర ప్రభుత్వ పి ఎం జూద పథకం నుండి ప్రతి గ్రామంలో కరెంటు స్తంభాలు వేయడం జరిగిందని కానీ వాటికి విద్యుత్ కనెక్షన్లు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయకుండా పనులను మధ్యలోనే నిలిపివేసి వేరే గ్రామానికి వెళ్లడం సరికాదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ముర్రం వీరభద్రం కొమరం దామోదర్ సర్పంచులు కల్లూరి ఆదినారాయణ పోడియం సుబ్బారావు కుర్సం రవి వర్ష ముద్దరాజు తునికి కామేష్ తెల్లం రాజేష్ సోందే నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు




## ఎంప్లాయిస్ యూనియన్‌లోకి భారీ చేరికలు

### 21 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు

**భద్రాచలం, జూలై 14, (ప్రభాతవార్త):**



టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ బలోపేతానికి కీలక అడుగు పడింది. టీమీయూ, ఎస్‌డబ్ల్యూఎం తదితర సంఘాల నుంచి 50 మందికిపైగా కార్మికులు స్వచ్ఛందంగా ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరి సభ్యత్వం స్వీకరించారు. భద్రాచలం డిపో అధ్యక్షుడు నార్లకట్ల విజయకుమార్ అధ్యక్షతన మంగళవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఈ చేరికలు జరిగాయి. సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శులు కందుల భాస్కర్‌రావు, గూడూరు సత్యనారాయణ, డిపో అధ్యక్షుడు నార్లకట్ల విజయకుమార్, కార్యదర్శి బర్ల రమణారావు, మధు తదితరులు హాజరయ్యారు. కొత్తగా చేరిన కార్మికులకు రాష్ట్ర కమిటీ, ఖమ్మం రీజియన్ కమిటీ, భద్రాచలం డిపో కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, యూనియన్ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం డిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నార్లకట్ల విజయకుమార్, కార్యదర్శిగా బర్ల రమణారావును తిరిగి ఎన్నుకోగా, మరో 21 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో మధుసూదన్ రెడ్డి, ముగ్ధం జేసు, వాసు, పచ్చిపాల రమేష్, బీఎస్ రావు, వీరబాబు, ఉమామహేశ్వరరావు, ఎన్. కుమార్, జీవీఎల్ సుధాకర్, ఉమారాణి, పద్మావతి, శైలజ, సుచిత్ర, కృష్ణవేణి తదితరులతో పాటు సుమారు 70 మంది కార్మికులు పాల్గొన్నారు. కొత్తగా చేరిన సభ్యులకు రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలియజేయగా, భద్రాచలం డిపో కమిటీని అభినందించింది.

## జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**ఎంఈవో రమాదేవికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకుల వినతి**

**భద్రాచలం క్రైమ్, జూలై 14 (ప్రభాతవార్త):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, పరిమిత ఆదాయంతో కుటుంబాలను పోషిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు తమ పిల్లల విద్యాభారాన్ని మోయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు పేర్కొన్నారు. అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి టి. రమాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు విజ్జగిరి రాజా కిరణ్, భద్రాచలం డివిజన్ ప్రింట్ !! ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భూక్యా రంజిత్, ఎల్. శ్రీహరి కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లల విద్యాభారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈవో టి. రమాదేవి సానుకూలంగా స్పందించారు. ఫీజు రాయితీ అంశాన్ని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి జె. జయరాం, ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు కాటా సత్యం, సహాయ కార్యదర్శి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు మధార్, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. ప్రేమ్ కుమార్, కోశాధికారి బి.ల్.నాయుడు, ఆర్. వెంకట్, పి. నాగేంద్రబాబు, యం. సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు



# సీతారామ లింక్ కెనాల్ భూసేకరణ సర్వే వేగవంతం చేయాలి

**కలెక్టర్ అంకిత్**

**ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి**

**విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించాలి**

**చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**చంద్రుగొండ ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులు, మద్దుకూరు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముందుగా తిప్పనపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులను పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి గ్రామ పరిధిలో మొత్తం 70 ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రతిరోజూ సుమారు 15 ఎకరాల మేర సర్వే చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి భూ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం మద్దుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, డిజిటలైజేషన్, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 65 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారులు వివరించగా, మిగిలిన ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డిజిటలైజేషన్ చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడి నుంచి చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న సాంబార్ పలుచగా ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, యూనిఫాంల పంపిణీపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యార్థి వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పోషకాహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వరరావు, ఎంపీడీవో అశోక్, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నాణ్యతే లక్ష్యం

**విద్యుత్ ప్రమాదాల నివారణకు**

**భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి...**

**"పొలం బాట", "ప్రజా బాట" కార్యక్రమాలను**

**సమర్థవంతంగా నిర్వహించాలి...**

**భద్రాద్రి సర్కిల్‌పై టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ సమీక్ష**

**పాల్వంచ, జూలై 14 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి. మధుసూదన్ మంగళవారం భద్రాద్రి సర్కిల్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పాల్వంచలోని కేటీపీఎస్ సీఈటీడీ కేంద్రంలో జరిగిన సమావేశంలో చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్) రాజు చౌహాన్‌తో కలిసి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఇంజినీరింగ్, ఎంఆర్టీ, కన్‌స్ట్రక్షన్, డీపీఈ, అకౌంట్స్ విభాగాల పనితీరును సమీక్షించిన డైరెక్టర్, 33 కేవీ, 11



కేవీ ఫీడర్ల ట్రిప్పింగ్స్, బ్రేక్‌డౌన్లను తగ్గించేలా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రమాదకర లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను తగ్గించేందుకు నెలవారీ నిర్వహణ, ఓవర్‌లోడింగ్ నివారణ, అవసరమైన చోట కొత్త డీటీఆర్‌ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే 202728 సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కొత్త సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, ఇంటర్‌లింకింగ్ లైన్ల పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పిడుగుల ప్రభావంతో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినకుండా లైట్నింగ్ అరెస్టర్ల ఏర్పాటు, ఎనర్జీ ఆడిట్లో భాగంగా అధిక సామర్థ్యం గల డీటీఆర్‌లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, కాలిపోయిన డీటీఆర్‌ల మరమ్మతులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సకాలంలో మంజూరు చేయాలని స్పష్టం చేశారు. అలాగే "పొలం బాట", "ప్రజా బాట" కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంచాలని, వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. పరిశ్రమలు, టీజీఐపాస్ వినియోగదారులకు నిర్ణీత గడువులో విద్యుత్ కనెక్షన్లు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్, వివిధ డివిజన్ల డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఏఏఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## 18న పాల్వంచలో జరిగే ప్రదర్శనకు భారీగా తరలిరావాలి

**టిజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్**



**లక్ష్మీదేవిపల్లి, జూలై 14 ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) మూడో రాష్ట్ర మహాసభల విజయవంతానికి ఏజెన్సీ పల్లెల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని బంగారు చెలక. బొజ్జలగూడెం, పాత బంగారుచెలక, పడగాయిగూడెం, లక్ష్మీపురం, చింతకుంట తదితర గిరిజన గ్రామాల్లో మంగళవారం సమాఖ్య నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సమావేశాలు ఏర్పాటు చేసి మహాసభల ప్రాధాన్యతను వివరించడంతో పాటు ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరగనున్న రాష్ట్ర మహాసభలు గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలు, హక్కుల సాధనకు వేదిక కానున్నాయని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో వెంకట్, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, జర్పుల ఉపేందర్, కుంజా రాంబాబు, తాటి లక్ష్మణ్, పరుపర్తి రాజు, జోగా రామయ్య, ఇమామహేశ్వరి, బదియా తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడి ప్రసన్నం కోసం

**కాకర్లలో "కప్పతల్లి నీలాడే"**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 14:** ఈ ఏడాది వరుణదేవుడు ముఖం చాటేసాడు. తొలకరి సీజన్ ప్రారంభం నుంచి ఆకాశం కారు మబ్బులతో కనిపించడమే గాని మేఘం చినుకు రాల్చిన పాపానపోలేదు. కాలం కలసి వస్తుందనే ఆశతో మండలంలో రైతాంగం అత్యధిక విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేసారు.



చాలామంది రైతులు వరుణుడు సహకరిస్తాడనే నమ్మకంతో వేసవి దుక్కులు పూర్తికాగానే భూమిలో విత్తనాలను వేశారు. కానీ సకాలంలో వర్షాలు పడకపోవడంతో భూమిలో విత్తనం మొలక రాలేదు. అయినా ఆకాశంలో కనిపిస్తున్న మేఘాలను చూసి వర్షంపై ఆశలు పెంచుకున్న రైతాంగం మళ్ళీ, మళ్ళీ రెండు మూడు సార్లు భూమి లో పత్తి విత్తనాలు వేశారు. కానీ మండలంలోని పలు ప్రాంతాల్లో భూమి లో తేమ శాతం తగ్గి సగానికి పైగా విస్తీర్ణంలో పత్తి విత్తనాల మొలక శాతం గణనీయంగా తగ్గిపోయింది. చివరకు వర్షాలు పడక పోవడంతో పత్తి మొక్కలు ఎండకు వడలిపోయి చనిపోతున్నాయి. వర్షాభావ పరిస్థి తులు రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. చివరకు వరుణ దేవుడి కరుణ కోసం గ్రామాల్లో సాంప్రదాయ రీతిన గ్రామదేవతలకు ప్రజలు పూజలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం కాకర్లలో అనాదిగా వరుణుడి ప్రసన్నం కోసం నిర్వహించే "కప్పతల్లి నీలాడే" అనే కార్య క్రమాన్ని పిల్లలు, పెద్దలు, మహిళలు కలిసి గ్రామంలో నిర్వ హించారు. కప్పతల్లి నీలాడే... వానమ్మా రారా.. పల్లెలో పంటలన్నీ... ఎండి పోతున్నాయ్ రారా...కప్పతల్లి కూర్చుంది... కాలువ గట్టున, కరుణ చూపు వానమ్మా... అంటూ సాంప్రదాయ పాటలను ఆలపిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.

# యువత సమస్యల పరిష్కారానికి పోరుబాట

## ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్



**బోనకల్, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజేపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలకు ఇచ్చినప్పటికీ, ఆచరణలో విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల మహాసభను కలకోటలో మంగళవారం నిర్వహించారు. మహాసభ ప్రతీకగా ఏఐవైఎఫ్ యువజన సంఘ జెండాను మాజీ యువజన నాయకులు ఆకెన పవన్ ఎగురవేశారు. ముందుగా ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబులు మాట్లాడుతూ యువజన సమస్య పరిష్కారానికి, విద్య, ఉపాధి హక్కుల సాధనకు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు, ప్రజాస్వామ్య, లౌకిక భారత నిర్మాణానికి కొత్త కార్యచరణ అఖిల భారత యువజన సమాఖ్య అనునిత్యం పోరాడు తుందన్నారు. రానున్న రోజుల్లో మర్నిత యువజన సమస్యల పరిష్కారానికి పోరాటానికి సన్నద్ధమవ్వాలని కోరారు. అనంతరం ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి చింతల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్టీకరణ, ఔటిసోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ శాశ్వత ఉద్యోగ అవకాశాలను కుదిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, ప్రభుత్వ రంగ ప్రవేటీకరణ, నియామకాలలో జాడ్యం, విద్యా, వైద్య రంగాల వాణిజ్యకరణ యువత భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం, ఎన్నికల హామీలను వేగవంతం చేయడం, ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో ఆశించిన పురోగతి సాధించలేదని విమర్శించారు. యువతకు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చేలా ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక చేపట్టాలని డిమాండ్ చేశారు. బోనకల్ మండలం విద్యా, రాజకీయ చైతన్యానికి కేంద్రంగా ఉన్నప్పటికీ, యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కొరత, గ్రంథాలయాల అభివృద్ధి లోపం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల కొరత, క్రీడా సదుపాయాల లోపం, నిరుద్యోగ యువతకు ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. జిల్లా పరిశ్రమల్లో స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, జిల్లా కేంద్రంలో ఆధునిక యువజన అభివృద్ధి కేంద్రం, స్టడీసర్కిల్ కెరీర్ గెడెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ తరువున డిమాండ్ చేస్తున్నామన్నారు. యువత, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్ ఎన్నోడూ ప్రస్తావించలేదని ఎద్దేవా చేశారు. ఆగష్టు మొదటి వారంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు జరగున్నాయని అన్నారు. ఈ మహాసభలకు యువజన నాయకులు, బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర నాని, సంఘం నాయకులు కోసూరి అభి, వంగాల ఆంజనేయులు, జక్కుల నిఖిల్, సిహెచ్ రాజ్ కుమార్, మాతంగి వినయ్, వంగాల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం

### పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 14 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం తగదని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ తీవ్రంగా విమర్శించారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్నంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గత 7ఏళ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి 10814 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాలల్లో ఏఎన్ఎం లను వర్కర్లను పూర్తి స్థాయిలో నియమించాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేతను తక్షణమే విరమించుకోవాలని ఇప్పటికైనా పాలకులు స్పందించి విద్యా రంగ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్క రించకపోతే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వరక అజిత్ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం పట్టణ నాయకులు నాయకులు, రమేష్, విగ్నేష్, ప్రసాద్, విద్యార్థులు కళ్యాణి, మానస, వందన పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి విస్తృత పర్యటన

## "సర్" అమలు తీరు పరిశీలన..

## తగు సూచనలు, సలహాలు

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 14:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ( సీఈఓ ) బి నాగలక్ష్మి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం అమలు తీరును మాచినపేటతండా, అన్నారుపాడు మరియు పాపకొల్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్లస్టర్ లెవల్ స్పెషల్ ఆఫీసర్‌గా ఆమె ఈ కార్యక్రమం పురోగతిని సమీక్షించి, ఓటర్లతో మాట్లాడి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని విలేజ్ ఆర్గనైజేషన్ (వీవో ) భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీటితోపాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన డ్రైన్ల ఎండ్ సోక్‌పిట్లను పరిశీలించి, వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. పాపకొల్లు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) ద్వారా నిర్మించిన గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. అలాగే జూలూరుపాడు గ్రామ పంచాయతీలో చేపట్టిన మొక్కల నాటే కార్యక్రమాన్ని పరిశీలించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, కొనసాగుతున్న పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలు గ్రామాల్లో గ్రామ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు సీఈవో నాగలక్ష్మికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి తాళ్లూరి రవి, మండల పంచాయతీల అధికారి తులసీరాం, ఏపీవో రామారావు, పంచాయతీరాజ్ ఇంజనీర్ నవీన్ కుమార్, గ్రామ పంచాయతీల సర్పంచులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు అభి, ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక

**బోనకల్, ప్రభాతవార్త :**



అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బోనకల్ గ్రామానికి చెందిన కోసూరి అభి, మోటమర్రి గ్రామానికి చెందిన వంగాల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కలకోటలో ఏఐవైఎఫ్ మండల మహాసభను విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభలో వీరితో పాటు ఉపాధ్యక్షులుగా జక్కుల నిఖిల్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వంగాల శ్రీనాథ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, 22 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కోసూరి అభి, వంగాల ఆంజనేయులు మాట్లాడుతూ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని తెలిపారు. నిరుద్యోగం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై యువతను చైతన్యపరిచి, ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. మండలంలో ఏఐవైఎఫ్ ను గ్రామస్థాయిలో విస్తరించి, యువతను సంఘటితం చేస్తామని స్పష్టం చేశారు. నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో ఏఐవైఎఫ్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# ఓటర్లు ఓట్ల నమోదును త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

## డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, జూలై 14 ప్రభాతవార్త:** ఓటర్లు తమ ఓట్ల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ లో (సర్) భాగంగా మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గట్టాయిగూడెం 36వ డివిజన్ 53 పోలింగ్ స్టేషన్, పాత పాల్వంచ లో 46వ డివిజన్ పరిధిలోని 77, 78 పోలింగ్ బూత్ ల పరిధిలో జరుగు తున్న ఓట్ల నమోదు కార్యక్రమాన్ని కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ... ఈనెల 24వ తేదీ వరకు ఓటర్ల నమోదు గడువును ఎన్నికల సంఘం నిర్దేశించింది గడువు సమీపిస్తున్నందు వలన నమోదు ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బి.ఎల్.ఓ లు ఓటర్లకు ఫారాలు పూరించే విధానంపై అవగాహన చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి, బి.ఎల్.ఓ సందీప్, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, బి. ఎల్ ఓ లు చందార్కర్, వరుణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,38వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి చింతా నాగరాజు, గుర్రం వెంకట రత్నం, బండి రఘు, మిరియాల కొండల్ రావు, షేక్ ఖాజా మియా, మసనం శరత్, బూసి శ్రీను, యాటా నాని పాల్గొన్నారు.

# కూనంనేనిపై ఫిర్యాదు వార్త పూర్తిగా అవాస్తవం

## ప్రభుత్వంలో సిపిఐ, కాంగ్రెస్ కలిసి ఉన్నాయి

## ఖమ్మం పార్లమెంటు సభ్యులు

## రామసహాయం రఘురాం రెడ్డి



**కొత్తగూడెం కార్పొరేషన్, జూలై 14 ప్రభాతవార్త:** శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై తాను కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రముఖ ఛానల్‌లో వచ్చిన వార్త పూర్తిగా అవాస్తమని, సదరు దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. వార్త ఛానల్లో ప్రసారమైన వార్తలపై మంగళవారం అయన వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే కూనంనేని ఇసుక దందాలు, భూకబ్జాలు చేస్తున్నారని తాను ఫిర్యాదు చేసినట్లు సదరు ఛానల్‌లో ప్రసారం చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కేవలం కాంగ్రెస్ ఎంపీలను పిలిపించి ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి మాత్రమే వివరణ తీసుకున్నారని ఎంపీ రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈ ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివరాలు సేకరించారని, అందులో భాగంగానే తాము కూడా పాల్గొన్నామని తెలిపారు. ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రోగ్రెస్ రిపోర్ట్, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మాత్రమే తాము మీనాక్షి నటరాజన్‌కు కూలంకషంగా వివరించామని చెప్పారు. రాజకీయ లబ్ధికోసమే ఇలాంటి తప్పుడు వార్త ప్రసారం చేయించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా ఉన్నాయని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని రామసహాయం రఘురాం రెడ్డి వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

---

# సింగరేణి పేరుతో రాజకీయాలు మానాలి

## : టీజీబీకేఎస్ చీఫ్ కాపు కృష్ణ

## తాడిచర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయింపుపై హర్షం..

## కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపాటు




**కొత్తగూడెం, జూలై 14 ప్రభాతవార్త:** కొత్తగూడెంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొన్నారు. అయితే, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సింగరేణి అంశాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం తగదన్నారు. తాడిచర్ల2 బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తిని పూర్తిగా సింగరేణి ఉద్యోగులతోనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు లేదా ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను కార్మికులు సహించరని హెచ్చరించారు. గుర్తింపు కార్మిక సంఘం, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు రెండున్నరేళ్లు పూర్తవుతున్నప్పటికీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించాయని ఆరోపించారు. వేతనాలు, సంక్షేమం, ఉద్యోగ భద్రత వంటి కీలక అంశాలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. కోయగూడెం, సత్తుపల్లి ఓసీ3తో పాటు ఇతర బొగ్గు బ్లాకులను కూడా కేంద్ర ప్రభుత్వం సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ బలోపేతమే తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు అనుకూలమని అన్నారు. రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పోటీ పడి దొడ్డిదారిన బొగ్గు బ్లాకు లను తమకు అనుకూల వ్యక్తులకు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆరోపించారు. ఈ వ్యవహారంలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన "సింగరేణి భరోసా యాత్ర" కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న యాత్రగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కాపు కృష్ణ కోరారు.

---

# ఓటు హక్కు అత్యంత ప్రాధాన్యతను ప్రతిఒక్కరు గుర్తించాలి

## ప్రత్యేక క్యాంపులతో అవగాహన పెంచుతున్నాం



**కొత్తగూడెం టౌన్, జూలై 14 ప్రభాతవార్త:** ఓటు హక్కు అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ప్రతిఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జరుగుతున్న నేపథ్యం లో, సిపిఐ ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని బస్తీల్లో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఓటర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అర్హులైన వారందరితో ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి చేయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే ఈ సవరణ ప్రక్రియను ఒక బాధ్యతగా చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులకు పూర్తి స్థాయిలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ తరఫున ఎంపికైన బూత్ లెవల్ ఏజెంట్లు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయకుమార్, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, దుర్గయ్య, ధనలక్ష్మి, పడాల ఆకాంక్ష, ఎం హరిత, దాసరి శ్రీనివాస్, ఎర్రబెల్లి శంకర్, మునిగడప పద్మ, కంచర్ల హిమశ్రీ, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

---

# ఏఐఎస్ఎఫ్ నాయకులు ముందస్తు అరెస్ట్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 14:**

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు వంశీ, అనిల్ కుమార్, అఖిల్, బాలాజీలను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు.



---




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జిల్లా పోలీసులకు 12 పతకాలు

**కొత్తగూడెం క్రైమ్, జూలై 14 ప్రభాతవార్త:**



జోన్-౹జు పోలీస్ డ్యూటీ మీట్-2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది 3 స్వర్ణ, 7 రజత, 2 కాంస్య పతకాలతో మొత్తం 12 పతకాలు సాధించి జిల్లా ప్రతిష్ఠను చాటారు. కొత్తగూడెం-1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. కరుణాకర్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, ఫింగర్ ప్రింట్స్ విభాగాల్లో 2 స్వర్ణ పతకాలు, ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజత పతకం, ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కే నాగుల్‌మీరా నార్కోటిక్ డాగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు రెడ్డి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో, ఇల్లందు ఎస్ఐ కె. ఉమా దర్యాప్తు ఆధారిత ఫోటోగ్రఫీ విభాగంలో, ఐటీ కోర్ పీసీ కె. నరేష్ ప్రోగ్రామింగ్ సామర్థ్య విభాగంలో, చెర్ల పీసీ ఎస్. అయ్యప్ప పోలీస్ ఫోటోగ్రఫీ విభాగంలో, ఏఆర్ పీసీ కె. మహేష్ ట్రాకర్ డాగ్ విభాగంలో రజత పతకాలు సాధించారు. బూర్గంపాడు డబ్ల్యూపీసీ బి. పావని పోలీస్ అబ్జర్వేషన్ విభాగంలో రజత పతకం, పోలీస్ పోర్ట్రెయిట్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పతక విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో పోలీస్ డ్యూటీ మీట్ లలో ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్-2026లో జిల్లా పోలీసుల ప్రతిభ

**కొత్తగూడెం క్రైమ్, జూలై 14 ప్రభాతవార్త:**



మల్కాజిగిరి కమిషనరేట్‌లో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్-2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సిబ్బంది 5 స్వర్ణ, 2 రజత, 4 కాంస్య పతకాలతో మొత్తం 11 పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని చాటారు. డబ్ల్యూపీసీ బి. రజని ఆర్మ్ రెజ్లింగ్‌లో స్వర్ణ పతకం, బాక్సింగ్, యోగా ఆర్టిస్టిక్ పెయిర్, యోగా రిథమిక్ పెయిర్ లలో 3 కాంస్య పతకాలు సాధించారు. డబ్ల్యూపీసీ బి. రత్న కుమారి వుషు, యోగా రిథమిక్ పెయిర్‌లలో 2 స్వర్ణ పతకాలు, యోగా ట్రెడిషనల్, జిమ్నాస్టిక్స్‌లో 2 రజత పతకాలు సాధించారు. డబ్ల్యూపీసీ డి. సుశ్మా బాయి పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం, పీసీ వి. వంశీకృష్ణ పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు విజేతలను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# త్రివేణిలో హౌస్ ఎలక్షన్స్





**ఖమ్మం విద్యా విభాగం జూలై 14 ప్రభాత వార్త:**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా ఛత్రపతి శివాజీ బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయరెడ్ హౌస్, గణపతి దేవఎల్లో హౌస్ లాగా విభజిస్తారని, ఆయా హౌస్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీవిద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ,ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు, ఆపైన ప్రచారం పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ జరిగిందని అన్నారు. ఈ ఎన్నిక రాజ్యాంగబద్ధంగా స్థానిక, మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికలు ఏ విధంగా జరుగుతుందో, అదే విధంగా జరిపి విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థులు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని, మరుసటి సంవత్సరానికి మరల ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట

**సత్తుపల్లి జులై 14 ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్విజయకుమార్ మంగళవారంపరిశీలించారు. పట్టణ పరిధిలోని వేశ్య కాంతల చెరువు రెండున్నర కోట్ల రూపాయలతో సుందరీకరణ కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. వర్షాకాలం సీజన్ వస్తున్న దృష్ట్యా ఇట్టి పనులు నాణ్యత ప్రమాణాల కు రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు, కాంట్రాక్టర్కు డాక్టర్ దయానంద్ సూచించారు. అలాగే పట్టణంలోని ఏం సూరి రోడ్ లో రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలన చేసి అధికారులకు తగు సూచనలను చేశారు. అదేవిధంగా పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో ఆగిపోయిన పనులను డాక్టర్ మట్ట దయానంద పరిశీలించి పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మున్సిపల్ ఏఈ సురేష్ లను కోరారు. స్మశాన వాటిక పనులు పూర్తి కాకుండా ఆగటానికి గల కారణాలు సంబంధిత



అధికారులను అడిగి వెంటనే అట్టి పనులను పూర్తి చేయాలని డాక్టర్ మట్టా దయానంద్ అధికారుల కు సూచించారు. పరిశీలించిన పైపనులు వర్షాలురాక ముందే సంబంధితకాంట్రాక్టర్, అధికారులు అప్రమత్తమై యాగవంతంగా నిర్మాణాలు పూర్తి చేయాలని డాక్టర్ దయానందు కోరారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మున్సిపల్ ఏఈ సురేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, కాంట్రాక్టర్ అధికారులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల మూసివేత నిర్ణయం విరమించుకోవాలి

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు**

**పెనుబల్లి, జులై 14, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో విద్యారంగం భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పెనుబల్లి మండల శాఖ నిర్వహించిన క్యాంపెయిన్ లో భాగంగా వారు వివిధ పాఠశాలల్లో జడ్.పి.హెచ్.ఎస్ వి ఎం బంజర, జడ్పీహెచ్ఎస్ లంకపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కుప్పనకుంట్ల, జడ్.పి.హెచ్.ఎస్ చింతగూడెం పాఠశాలల్లో వారు మాట్లాడుతూ విద్య రంగాన్ని, కాపాడుకునేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. మేధావులు, ప్రజాసంఘాల నాయకులను ఏకం చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ బడుల మూసివేత ఆలోచన విరమించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. రాష్ట్రంలో విద్యారంగ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. కేజీ నుంచి పీజీ ఉచిత విద్య ఏమైంది



అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యారంగానికి 15శాతం బడ్జెట్ ఉంటే.. ప్రత్యేక రాష్ట్రంలో 6శాతం కూడా లేకపోవడం విచార కరం అన్నారు. రాష్ట్రంలో 27 వేల పాఠశాలలను 4 వేలకు తగ్గించి అన్నిసౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పడం సరికాదన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం.. మోడల్ స్కూళ్ల పేరుతో వేలకొద్దీ సర్కారు బడులను మూసివేయాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి డి .శ్రీను, మండల కమిటీ మిత్రులు కే సురేష్, కే సి హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# రైళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తాం

**దక్షి ణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) డాక్టర్ గోపాలకృష్ణ**

**కారేపల్లి జూలై 14 ప్రభాతవార్త**

నిలిచిపోయిన రైళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తామని రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణ అన్నారుకరోనా సమయంలో నిలిపివేసిన పలు రైళ్లను ప్రారంభించాలని డిఆర్ఎమ్ కు స్థానికులు తెలపడతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి రైల్వే స్టేషన్ ను దక్షి ణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) డాక్టర్ గోపాలకృష్ణ సందర్శించారు. గతంలో నిర్విరామంగా కొనసాగిన డోర్నకల్,కొత్తగూడెం పలు రైళ్లను కరుణ సమయంలో రద్దు చేశారని, తిరిగి వాటిని ప్రారంభించాలని స్థానికులు డిఆర్ఎం కు విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గోపాలకృష్ణ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి




సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం స్టేషన్లోని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాలను,అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఉన్నంతలో సౌకర్యాలను మెరుగుపరచుకోవాలని, ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలను అందించాలని రైల్వే అధికారులకు సూచించారు.




# టి.జి. 20 రన్నర్స్‌ను ఘనంగా సన్మానించిన యస్.బి.ఐ.టి.

**ఖమ్మం విద్యా విభాగం జూలై 14, ప్రభాత వార్త:**



తెలంగాణా లో యువ క్రికెటర్ల నైపుణ్యాల ప్రదర్శనకు గొప్ప వేదికగా నిలిచిన టి.జి.20 క్రీడలలో రన్నర్స్ గా నిలిచిన ఖమ్మం ఏసెస్ ను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం ఘనంగా సన్మానించింది. కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య ఛైర్మన్ గుండాల కృష్ణ, తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి , అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క మల్లు అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించి సత్కరించారు. తొలి సీజన్‌లోనే టోర్ని ఆరంభం నుండే అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరుకున్నారని, రానున్న సీజన్‌లలో తప్పకుండా విజయం సాధించి ఖమ్మం కీర్తిను చాటుతామని గుండాల కృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. జట్టులోని సభ్యులందరు తమ వంతు పాత్ర పోషించడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమైనవని నందిని విక్రమార్క మల్లు అభిప్రాయపడ్డారు. కళాశాల వైస్ ఛైర్మన్ కే. శ్రీచైతన్య మాట్లాడుతూ కళలు, క్రీడలను ప్రోత్సహించడంలో ఖమ్మం జిల్లా ముందుంటుందని, దానికి నిదర్శనమే నేటి ఈ విజయం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జట్టు నిలవడంతో ఖమ్మం జిల్లా ప్రజల ఆదరాభిమానాలను జట్టు సభ్యులు పొందగలిగారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ జిల్లా జట్టు కెప్టెన్ ఛామా వజ్రేంద్ర మిలింద్, సహేంద్ర విక్రమాదిత్య మల్లులతో పాటు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జట్టు హెడ్ కోచ్ అభిజీత్ ఛటర్జి, టీమ్ మెంటర్ హరిమోహన్, జట్టు ఫ్రాంచైజ్ ఓనర్ గోపన్న అచ్యుతరావుతో పాటు, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగ అధిపతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లు శివ కేశవరావుకు డాక్టరేట్ ప్రధానం

**పెనుబల్లి, జులై 14, ప్రభాత వార్త:**



మండల పరిధిలోని సూరయ్య బంజర్ కి చెందిన బొల్లు సోమయ్య కుమారుడు బొల్లు శివ కేశవ రావు రవీంద్రనాథ్ ఠాగూర్ యూనివర్సిటీ, భోపాల్, మధ్యప్రదేశ్ నుండి పిహెచ్ డి పొందారు. డిజైన్ అండ్ అనాలిస్ ఆఫ్ డీప్ లెర్నింగ్ అల్గోరిథం ఫర్ ఎర్లీ ప్రిడిక్షన్ ఆఫ్ ట్యూబర్కులోసిస్ అంశంపై శివ కేశవ రావు సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసానికి డాక్టరేట్ లభించిందని శివ కేశవ రావు తెలిపారు. శివ కేశవ రావు డాక్టరేట్ పొందడం పట్ల గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తన పరిశోధనకు డాక్టరేట్ పొందినకు కుటుంబసభ్యులు మరియు బందు మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఏన్కూరు, జూలై 14, ప్రభాతవార్త :**రైతు సంఘం..కార్మిక సంఘం.. సీఐటీయు మూడు సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తేదీన జరుగుతున్నటు వం టి జైలు భరో కార్యక్రమంలో రైతులు. .కార్మికులు.. వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ..డివిజన్ కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరా వు..రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ ఏర్పుల రా ములు,రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు నాగేశ్వరావు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ము త్యాల వెంకటేశ్వర్లు,నేలపట్ల వెంకటేశ్వర్లు,నండూరి శ్రీనివాసరావు,భూక్య లక్ష్మణ్,తంబళ్ల జయరాజు,వేపాకు ఇం జం వేణు,తదితరులు పాల్గొన్నారు.

# ఏకమై హక్కులు సాధించుకోవాలి

**టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఆటో, మోటార్ కార్మికులంతా ఏకం కావాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టీ యూసీఐ )రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులోని డివి ఫంక్షన్ హాల్‌లో టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మణుగూరు ఏరియా ట్రాక్టర్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు.స్వయం ఉపాధితో బతుకుతున్న మోటార్ కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయకపోగా, 2019 మోటార్ రవాణా (సవరణ) చట్టం తెచ్చి భారీ జరిమానాలు, జైలు శిక్షలతో వేధిస్తోందని విమర్శించారు. వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేసి, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం మణుగూరు ఏరియా ట్రాక్టర్ డ్రైవర్ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొరసా సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా మడకం



లక్ష్మయ్య, గట్టుపల్లి రమేష్, కార్యదర్శిగా కోండ్రు శ్రీను, సహాయ కార్యదర్శులుగా సవలం లక్ష్మయ్య, కొక్కిరేణి మహేష్, కోశాధికారిగా కనితి భూపతి, కమిటీ సభ్యులుగా గట్టు భద్రయ్య, నూక సంపత్, కారం కిశోర్, ఇర్పా ప్రసాద్, బి. శంకర్, కారం శంకర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో టీయూసీఐ ఏరియా సహాయ కార్యదర్శి పి. సంజీవరెడ్డి, నాయకుడు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతోనే లాభాలు

**మణుగూరు ఏడీఏ తాతారావు**

**మణుగూరు ప్రభాతవార్త, జూలై 14:**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మణుగూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు సూచించారు. మనుగూరు మండలంలోని కట్టుమల్లారం గ్రామపంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా తక్కువ కాలపరిమితి గల పప్పుధాన్యాలు (కంది, పెసర, మినుము), చిరుధాన్యాలు (జొన్న, సజ్జ, కొర్రలు) సాగు చేసి మంచి దిగుబడులు సాధించాలన్నారు.



వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సూచనలు, నాణ్యమైన విత్తనాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, ఏఈఓ డా. కొమరం లక్ష్మణ్ రావు, సర్పంచ్ జగిడి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు బాధ్యతగా చేపట్టాలి

**మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్ పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశం నిర్వహించార.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని, తప్పుల సవరణ, డూప్లికేట్, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను సర్పంచులు, బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతగా పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం పంచాయతీల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి,



బూత్ స్థాయి కమిటీల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎనిక శ్వేతా, కలబోయినా మాధవరావు, మడకం కృష్ణ, పూనెం రమేష్, శెట్టిపల్లి మాధవి, పాల్వంచ రాములు, జగిడి ప్రసాద్, కారం పూజ, ఉపసర్పంచులు కోటం మనోజ్ కుమార్, గోరంట్ల కనకయ్య, కొమరం మహేష్, కొమరం మధుకిరణ్, కుంజ శ్రీను, శెట్టిపల్లి గోపాల్, నాయకులు బర్ల శ్వేతన్, ఎనిక బాలకృష్ణ, సిరపు గణేష్ రెడ్డి, బల్లెం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సమస్యలపై కేంద్ర మంత్రికి వినతులు

**మణుగూరు,ప్రభాతవార్త జూలై 14:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని ఏరియా కార్మిక సంఘాల నాయకులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించినట్లు మంగళవారం తెలిపారు.

### రైలు సేవలను పునరుద్ధరించాలి:

కోవిడ్ సమయంలో నిలిపివేసిన మణుగూరు-కాజీపేట ప్యాసింజర్, మణుగూరు-కోల్హాపూర్, మణుగూరు-బెల్గాం ఎక్స్‌ప్రెస్ రైలు సేవలను తక్షణమే పునరుద్ధరించాలని టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కేంద్ర మంత్రిని కోరారు. అలాగే సింగరేణి, కాకతీయ ఎక్స్‌ప్రెస్‌లను మణుగూరు వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. దక్షిణ మధ్య రైల్వేకు బొగ్గు రవాణా ద్వారా భారీ ఆదాయం లభిస్తున్నప్పటికీ, ప్రయాణికుల రైళ్లు లేక కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. పవన్ కుమార్, బి. ప్రవీణ్ కుమార్, జె. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పీకేఓసీ 2డిప్ సైడ్ సింగరేణికే కేటాయించాలి

:మణుగూరు ఏరియా పీకేఓసి2 డిప్ సైడ్ బ్లాక్‌ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికే కేటాయించాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కమలాపురం పేపర్ బోర్డు లాగే మణుగూరు ఉనికి కూడా ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పాటు బొగ్గు కార్మికుల 13వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన రూ. 56 వేల కోట్ల బకాయిలను ఇప్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. రామనరసయ్య, ఎం. ఈశ్వరరావు, బి. సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.






## వలస గ్రామంలో జ్వర సర్వే



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14:**

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో పి.హెచ్.ఎన్ సత్తెమ్మ ఆధ్వర్యంలో మంగళవారం గృహ సందర్శన చేసి జ్వర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాల కారణంగా నీరు కలుషితమై జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, దోమతెరలు వాడుకోవాలని కోరారు. ఇతర వలస గ్రామాలకు వెళ్లి వచ్చిన వారు వెంటనే ఆశా కార్యకర్త ద్వారా రక్త పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, సిబ్బంది కృష్ణ, శైలజ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**పినపాక నియోజకవర్గ ఈఆర్ఓ,ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై14:**



భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్ )ప్రక్రియ గడువు దగ్గర పడుతున్నందున, బిఎల్ ఓలు, సూపర్వైజర్లు ఓటర్ల నమోదును వేగవంతం చేయాలని పినపాక నియోజకవర్గ ఈఆర్ఓ, ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో మండలాల వారీగా ఓటర్ల నమోదు తీరుపై రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్ ప్రక్రియ అనేది కేవలం ఓటర్ల జాబితా సవరణ మాత్రమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. మరణించిన వారు, వలస వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు కోసమే ఈ సర్వే అని, అర్హులైన వారి ఓట్లను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించబోరని ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 24 లోగా ఇంటింటి సర్వే పూర్తి కావాలని, తక్కువ నమోదు ఉన్న మండలాల తహసిల్దార్లకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ అనూష,ఆర్ఐ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు దుస్తుల పంపిణీ

**.పినపాక, ప్రభాత వార్త, జులై 14**

.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పినపాకలో మంగళవారం విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి కె నాగయ్య విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం విజయ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ,పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల వద్ద శాశ్వత బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలి

**-పీడీఎస్‌యూ ధర్నా**

**- రవాణా శాఖ అధికారికి వినతిపత్రం అందజేత**






**ఇల్లందు అర్బన్, జూలై 14, ప్రభాతవార్త:** ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం తక్షణమే శాశ్వత బస్సు నిలయం (బస్సు షెల్టర్) ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఇల్లందు బస్సు డిపో ఎదుట పీడీఎస్‌యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో రవాణా శాఖ ట్రాఫిక్ ఇన్‌చార్జి సునీతకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు గంగాధర్, గణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్సు నిలయం లేకపోవడంతో విద్యార్థులు, ముఖ్యంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను కరెంట్ కార్యాలయం వద్ద, టేకులపల్లి వైపు నుంచి వచ్చే వారిని సుదిమళ్ల బస్సు నిలయం వద్ద దింపివేస్తుండటంతో కళాశాలకు చేరుకోవడానికి సుమారు 45 నిమిషాల పాటు నడవాల్సి వస్తోందని తెలిపారు. దీని వల్ల విద్యార్థులు తరగతులకు సమయానికి చేరుకోలేకపోతున్నారని, ప్రతిరోజూ 800 మీటర్ల నుంచి కిలోమీటరు వరకు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కేవలం అభ్యర్థన మేరకు మాత్రమే బస్సులు ఆపే విధానం సరిపోదని, విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా శాశ్వత బస్సు నిలయం, బస్సు షెల్టర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్, లక్ష్మీనరసింహా, అఖిల్, రాంచరణ్, హేమచంద్ర, హిమబిందు, అక్షయ, మీనా, శాంతి, రష్మిక, నందిని, లలిత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

**టేకులపల్లి, ప్రభాతవార్త**





రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాలు శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలయాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 10 ఆర్డీవో కార్యాలయాలు, 107 తహసిల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ. 263 కోట్ల 25 లక్షల నిధులను మంజూరు చేస్తూ జీవో నంబర్ 375 (జి. ఓ నెంబర్ .375, తేది: 25.06.2026) విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా ఒక్కో భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయలను కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం నాలుగు తహసిల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరు కాగా, అందులో టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం కూడా ఒకటి ఈ నేపథ్యంలో, మంగళవారం తెలంగాణ హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఉన్నతాధికారులు టేకులపల్లి మండలానికి విచ్చేశారు. నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించేందుకు అధికారులు ఇక్కడికి చేరుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోనే నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని తహసిల్దార్ ఎల్. వీరభద్రం అధికారులకు చూపించారు. ఈ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, భవన నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక కొలతలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయిరాం,డిఈ ఖలీల్, జేఈ ఏఈ గణేష్, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఉపాధికి బాటలు వేసే ప్రత్యేక డిగ్రీ కోర్సులు.

**పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్.**

**పాల్వంచ టౌన్,జూలై 14,ప్రభాత వార్త:** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏఈడీపీ కోర్సులకు సంబంధించిన బీకాం,బీఎస్సీ (హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సోమవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జె.మాధవి మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి ఆధారిత కోర్సులు విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యాపకులు ఏఈడీపీ కోర్సుల ప్రత్యేకతలను వివరించారు. మూడేళ్ల డిగ్రీ విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యా లను పెంపొందించేలా బోధన ఉంటుందని తెలిపారు.మూడో సంవత్సరం ఐదో సెమిస్టర్‌లో మూడు నెలల పాటు ప్రముఖ పరిశ్రమలు, సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ చేసే అవకాశం కల్పిస్తామని,దీనివల్ల విద్యార్థులకు ప్రత్యక్ష పరిశ్రమ అనుభవంతో పాటు ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.బీకాం (బీఎఫ్ఎస్ఐ),బీఎస్సీ (హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) కోర్సుల ద్వారా బ్యాంకింగ్,ఫైనాన్స్,బీమా,ఆరోగ్య సేవల నిర్వహణ రంగాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులకు కళాశాల అకడమిక్ విధానం,హాజరు నిబంధనలు,పరీక్షా విధానం,గ్రంథాలయ సదుపాయాలు,డిజిటల్ లెర్నింగ్, నైపుణ్యాబి.వృద్ధి కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు,ప్లేస్‌మెంట్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో సైన్స్ విభాగాధిపతి డి.రమేష్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ వేముల కామేశ్వరరావు,కామర్స్ విభాగాధిపతి పి.శ్రీనివాస్,కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి కె.రాంబాబు, లైఫ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.శ్రీదేవి, అధ్యాపకులు కరీమ,రమేష్,వెంకటకృష్ణ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యేపై దుష్ప్రచారాన్ని ఖండించిన నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, జూలై 14 ప్రభాతవార్త:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మీద 10 టీవీ ఛానల్ లో దుష్ప్రచారం చేస్తున్నట్టు వస్తున్న వార్తలు ఆవాస్తవమని ఆ వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని మచ్చ లేని నాయకుడిగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా కొత్తగూడాన్ని ఎంతో అభివృద్ధి చేశారని నయీమ్ ఖురేషి తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డి వీడియో ద్వారా వివరణ ఇస్తూ సాంబశివరావు మీద వస్తున్న ఆరోపణలు ఖండించారని తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**ఇల్లందు అర్బన్, జులై 14, ప్రభాతవార్త :** ఆటో కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలం గాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయు)రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రొంపేడు చెక్పోస్ట్ వద్ద నిర్వహించిన ఆటో కార్మికుల జనరల్ బాడీ సమా వేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి ..12,000 జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కా రానికి ఆటో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్. ధనంజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అజ్మీర రవి,మూడు అజ్మీర నరేష్, సాదిక్, ఊకే సీతారాములు,బల్లెం ప్రసాద్,గడిదాసు రవి,కిరణ్,రాజు, గుగులోతు జగన్, ధరావత్ శ్రీను పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత...

**రుద్రంపూర్, జూలై 14 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన సింగరేణి భూమి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను ఎస్ అండ్ పి సి (సెక్యూరిటీ) సిబ్బంది, స్పెషల్ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన దాడిలో మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ప్రాంతంలోని సింగరేణి స్థలం నుండి గత కొంతకాలంగా అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందన్న సమాచారంతో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది ఇసుక లోడ్ చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకుని ఏరియా ఎస్ అండ్ పి సి కార్యాలయానికి తర లించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీస్ అభిలాష్ మాట్లాడుతూ.. సింగరేణి భూముల నుండి అక్రమంగా ఇసుక తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం సంబంధిత శాఖలకు అప్పగిస్తామని తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ పార్టీ జమేదార్ కే.యం విక్టర్, కప్పల శ్రీనివాస్, లెనిన్ బాబు, వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, షిఫ్ట్ ఇన్‌చార్జి కె.కుమార్ పాల్గొన్నారు.

# పీవీకె 5గనిలో ఐ ఎన్ టి యు సి గేట్ మీటింగ్

**రుద్రంపూర్, జూలై 14 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా లో పీవీకె 5నందు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ పిట్ సెక్రటరీ చిలకల రాజయ్య అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి యు సి కె జి ఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై మాట్లాడుతూ... సింగరేణిలో ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు కొత్త కోల్ బ్లాక్ ల పర్మిషన్, మెడికల్ బోర్డ్ అమలు, మారు పేర్ల సమస్య తదితర డిమాండ్ పై ఐ ఎన్ టి యు సి యూనియన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం వల్ల ఆ డిమాండ్ లు అమలుకు నోచుకోవడం జరిగినదని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సి ఎం భట్టి విక్రమార్క కృషి వల్ల కేంద్ర ప్రభుత్వం తాటిచర్ల 2బ్లాక్ ను సింగరేణి కి కేటాయించడం జరిగినది. అదేవిధంగా ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషివల్ల నిలిచి పోయిన మెడికల్ బోర్డ్ పునరుద్ధరణ, మారు పేర్ల సమస్య పరిష్కారానికి కమిటీ వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బుటుక రాజేశ్వర్ రావు, మల్లరపు కొమరయ్య, పోషం శ్రీనివాస్, ఎం. బాలు, వై శంకర్, కొమ్ము సాంబయ్య, రామ్మోహన్ రావు, వి సీతారాం,లగ్గాల అజయ్, ఎం ఏ సవీర్,హుస్సేన్, ప్రభాకర్, నామాల శ్రీనివాస్, ప్రవీణ్, తారచాంద్, దిలీప్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అద్భుత లక్ష్మీ తాయారు అమ్మవారి 24వ తిరునక్షత్ర వేడుకలు

ఏన్కూరు,జులై 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై స్వయంబుగా వెలసిన శ్రీ అ ద్భుత వెంకటేశ్వర స్వామి..శ్రీ అద్భుత లక్ష్మీ ్మ తాయారు అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో స్వస్తిశ్రీ చాంద్రమానే నా శ్రీ పరా భవ నామ సంవత్సర నిజ జేష్ఠ మాసం..ఉత్తరాయణం..గ్రీష్మ రుతువు..శుక్లపక్షం..పునర్వసు కార్తె మం గళవారం 24వ తీరు నక్షత్ర వేడుకల (అమ్మవారి పుట్టినరోజు )ను ఆలయ అర్చకులు అత్యంత వైభవంగానిర్వహిం చారు.ఉదయం 5:00 గంటలకు మేలుకొలుపు..సుప్రభాత సేవ..6:00గంటలకు ఆరాధన..సేవాకాలం.. నివేదన.. మంగళ శాసనం..8:00 గంటలకు విశ్వ కేశానారాధన పూజ..పుణ్యవచనము..రక్షాబంధనం..కలశ ఆవాహనము.. ఉదయము 9:00 గంటలకు మూలమూర్తి..ఉత్స వ ఆరంభం..108కలశాలతో అమ్మవారికి అభిషేకం..అమ్మవారి తిరునక్షత్ర పూజ కలిశాభిషేకం..మూల మంత్రము..ఉదయం 10:00గంటలకు అమ్మవారికి తిరు నక్షత్రపూజ..పా లు..పెరుగు..నెయ్యి..తేనె..పంచదార..పంచామృత అభిషేకాలు..సుగంధ ద్రవ్యాలతో వివిధ రకాల పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేక కార్య క్రమాన్ని అమ్మవారికి వేద పండితులు నిర్వహించారు.ఉదయం గం :10:30 ని మిషాలకు అ మ్మవారికి నూతన వస్త్ర సమర్పణ అలంకరణ..ఉదయం 11:00 గంటలకు మామిడి తోరణాల మధ్య మంగళ వా యిద్యాలు..డప్పు వాయిద్యాలతో వేద పండితుల మంత్రోచ్ఛ రణాలు..భాజా భజంత్రీలు..నడుమ స్వస్తిశ్రీ చాంద్ర మానేనా శ్రీపార భవ నామ సంవత్సర జేష్ట మాస శుక్ర అమావాస్య పునర్వసు నక్షత్రం..అష్టలక్షి ్మ సహిత మూల మంత్రం హోమం కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. మధ్యాహ్నం12:00 గంటలకు మహానివేదన..మం గళ శాసనం.. శాత్తుమూరై..తీర్థప్రసాద వితరణ..తదితర పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వ హించారు.పలు వురు దంపతులు హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు అమ్మవారి తిరు నక్ష త్ర వేడుక కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అంద జేశారు.మధ్యాహ్నం గం :12:30 నిమిషాలకు అన్నదాన కా ర్యక్రమం నిర్వహించారు.మధ్యాహ్నం 1:00 గంటకు యజమానులకు..భక్తులకు వేద ఆశీర్వచనం వేద పండితులు అందజేశారు.కనుల విందుగా జరిగిన అమ్మవారి తి రునక్షత్ర వేడుకకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నా రు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకు లు శ్రీనివాస ఆచార్యులు,నల్లాని చక్రవర్తుల సత్యనారాయణ చార్యులు,రా ఘవాచార్యులు,కొదమ సింహం శ్రీమన్నారాయణ చార్యులు,పంచాంగుల అద్వైత్,నల్లని చక్రవర్తుల లక్ష ్మణాచా ర్యు లు,నల్లాని చక్రవర్తుల టి ఎస్ఎన్ ఆ చార్యులు,కార్య నిర్వహణ అధికారి యస్.వి.డి ప్రసాద్,అర్చక బృందం, భక్తులు, దేవాలయం కమిటీ సభ్యులు, దేవాలయం సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యం

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు

వైరా జులై 14 (ప్రభాతవార్త)




దశాబ్దాలుగా కాంగ్రెస్, కమ్యూనిస్టుల అవకాశవాద రాజకీయాలకు బలైపోయిన ఖమ్మం జిల్లాలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష ్యంగా నేతలు శక్తివంచన లే కుండా పని చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ గౌతమ్ రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ. అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, కమ్యూనిస్టుల అవకాశవాద రాజకీయాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఖమ్మం పోరాట గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష ్యంగా ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమం కు ముందు అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు జిల్లా పార్టీ చేసిన కార్యాచరణ అంశాలపై తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

### అపవిత్ర కలయికతో పబ్బం గడుపుకుంటున్న కమ్యూనిస్టులు

దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్, కమ్యూనిస్టుల స్వార్థ రాజకీయాలకు బలైపోయిందని గౌతమ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక చైతన్యం ఉన్న ఈ గడ్డపై కార్మికులు, కర్షకుల పేరుతో రాజకీయాలు చేసిన కమ్యూనిస్టులు నేడు తమ సిద్ధాంతాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. కేవలం కొన్ని పదవుల కోసం, తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం ఎర్ర జెండా నాయకులు అధికార కాంగ్రెస్‌తో అంటకాగుతూ ప్రజల నమ్మకాన్ని నడివీధిలో వమ్ము చేశారని విమర్శించారు. ఈ రెండు పార్టీల అపవిత్ర కలయిక వల్ల సామాన్యుల తలరాతలు ఏమాత్రం మారలేదని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఏమాత్రం పనికిరాని ఈ నకిలీ కామ్రేడ్లు, అవినీతి కాంగ్రెస్ నాయకులు ఖమ్మం జిల్లాను తమ గుప్పిట్లో పెట్టుకుని శాసించాలని చూస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### ఆరు గ్యారెంటీల పేరుతో మోసం మంత్రుల ఆధిపత్య పోరు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆచరణ సాధ్యంకాని ఆరు గ్యారెంటీలతో ప్రజలను దారుణంగా మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గౌతమ్ రావు దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లా నుండి మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు ప్రజల సమస్యల పట్ల కనీస చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే జిల్లా అభివృద్ధిని గాలికొదిలేసి ఏ కాంట్రాక్టుల్లో ఎంత కమీషన్ వస్తుంది, అధికారుల బదిలీల్లో ఎవరి మాట చెల్లాలి, మైనింగ్ దందాల్లో ఆధిపత్యం ఎవరిది అనే ముఠా తగాదాల్లో మునిగిపోయారని ఆరోపించారు. అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పిన నాయకులు నేడు రైతుల ముఖం చూసే ధైర్యం చేయలేక తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, సన్నీ ఉదయ ప్రతాప్, గోగూర వెంకటేశ్వర్లు, గల్లా సత్యనారాయణ, ఇవి రమేష్, రుద్ర ప్రదీప్, దొంగల సత్యనారాయణ, చిలుకూరి రమేష్,నున్న రవికుమార్, మండడపు సుబ్బారావు,మేకల నాగేందర్, గుత్తా వెంకటేశ్వర్లు,నాయుడు రాఘవరావు, బండారు నరేష్, శ్యామ్ రాథోడ్, మంద సరస్వతి,బోయలు వెంకట్, పమ్మీ అనిత, వీరవల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి పీహెచ్సీలో ఆపరేషన్ థియేటర్, మీటింగ్ హాల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**కామేపల్లి, జులై 14 ప్రభాతవార్త:** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు,రైతు సంఘం నాయకుల బృందం సందర్శించారు.వైద్యశాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు.అనంతరం ఆయా సంఘాల జిల్లా, డివిజన్, మండల నాయకులు మెరుగు సత్యనారాయణ,దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు, బాదావత్ శ్రీను మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియే టర్,మీటింగ్ హాల్ లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.పాలక ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీ పడున్నాయని అంటున్నారు కానీ ఇక్కడ చూస్తే సౌకర్యాలు సక్రమంగా లేవని వారు అన్నా రు.ఇప్పటికైనా ప్రభుత్వాలు సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా వైద్యశాల చుట్టూ ప్రహరీ మంజూరు చేసి నిర్మించాలని కోరారు.మెయిం టెనెన్స్ గ్రాంటును కూడా ప్రభుత్వం వైద్యశాలకు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంజయ్య, మంగీలాల్, రాయల నరేష్,ఉప్పతల వెంకన్న,కనికరపు వీరస్వామి,మేడ నాగేశ్వరావు,చింతల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.






# స్మశాన వాటికను ధ్వంసం వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్వో కు మసీదు సదరు కమిటీ వినతి

కారేపల్లి, జులై 14 ప్రభాతవార్త



సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి రెవిన్యూ లింగం బంజరలో గల ముస్లిం స్మశాన వాటికను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక మసీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ.100 సంవత్సరాల చరిత్ర కలిగిన ముస్లిం స్మశాన వాటికలో లింగంబంజరకు చెందిన పురం అంజయ్య, రామరాజు జెసిబినితో గుంటలు త్రవ్వించడం వల్ల పూర్వీకుల సమాధులు ధ్వసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ శాఖ అధికారులు స్పందించి ముస్లిం స్మశాన వాటికను సందర్శించి తమకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మసీదు కమిటీ సభ్యులు షేక్ సైదులు, ఎస్.కె మీరా, షేక్ రంజాన్, గౌస్, సలీం, సైదులు, అబూబకర్, ఖాజావలీ, హుస్సేన్ సాహెబ్, సైజ్ జాన్, సోన్, ఖాసీం, జాన్, జానీ, నజీర్, పాషా పాల్గొన్నారు.

# ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

వైరా టౌన్ జులై 14 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను చిన్న వయస్సు నుంచే అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం ద్వారా చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు వారి మానసిక, సామాజిక, భావోద్వేగ మరియు శారీరక వికాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైనదిగా తీర్చిదిద్దుతూ తెలంగాణను విద్యా రంగంలో దేశానికి ఆదర్శంగా నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, తమ సేవల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కాలనీలో ఉచిత దంత వైద్య శిబిరం

### బీసీ నేత శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

**సత్తుపల్లి జూలై 14 ప్రభాతవార్త**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవర పు శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిన్నపిల్లలకు ఉచిత దంతవైద్య శిబిరం మంగళవారంనిర్వహించారు. పట్టణానికి చెందిన లక్ష్మీ ్మ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ నూతల కంటి పెద్దిరాజు ఆధ్వర్యంలో చిన్నారులకు దంతపరీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ పెద్దిరాజు వచ్చి పిల్లలకు ప్రత్యేక దంత పరీక్ష



లు నిర్వహించినందుకు బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ శరత్చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, కాలనీ వాసులు అలవాల కరుణాకర్, కరుణతేజ, రవి, తదితరులు పాల్గొన్నారు.

### కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నేత

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, జక్కుల ప్రభాకర్, వీరివాడ నాగభూషణం, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ,బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైమరీ పాఠశాలకు ఆక్వా దీపక్ కంపెనీ ఆటో వితరణ

### పాఠశాలకు ఆటో అందించిన ఎమ్మెల్యే

### పిల్లల్ని ఎక్కించుకుని ఆటో నడిపిన డాక్టర్ మట్ట

**సత్తుపల్లి జులై 14 ప్రభాతవార్త** సత్తుపల్లి మండలం భుగ్గపాడు ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల చిన్నారులకు బొగ్గపాడు ఫుడ్ పార్క్ నూతన ఆక్వా దీపక్ కంపెనీ వారు వితరణగా ఎలక్ట్రానిక్ ఆటోను పాఠశాలకు అందించారు. ఈ ప్రైమరీ పాఠశాలలో దాదాపు 50 మంది పైగా చిన్నారిపిల్లలు చదువుకోవటం జరుగుతుంది. వీరి కోసం గతంలో గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అడగటంతో ఎమ్మెల్యే ఆక్వా దీపక్ కంపెనీ వారికి విషయంతెలియజేయడంతో కంపెనీ వారు సానుకూలంగా స్పందించే ఈ ఎలక్ట్రానిక్ ఆటోను పాఠశాలకు వితరణగా ఇవ్వటంతో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాఠశాలకు అందజేశారు. మంచి ఆటో డ్రైవర్ని పెట్టుకుని చిన్నారి పిల్లలను ప్రతిరోజు ఈ ఆటో ద్వారా పాఠశాలకుతీసుకురావాలని పాఠశాల హెడ్మాస్టర్ ను ఎంఈఓ ను కోరారు. నూతన ఎలక్ట్రానిక్ ఆటోను డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, డ్రైవర్ అవతారం ఎత్తి ఆటోలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద,



చిన్నారి పిల్లలను ఎక్కించుకొని కొంత దూరం డ్రైవింగ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య కోసం ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారని పిల్లల్ని ప్రైవేట్ పాఠశాల కన్నా దీటుగా ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. పాఠశాలకు కావలసిన అవసరాలు తమ దృష్టికి తీసుకొస్తే తాము చేయటానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, గ్రామ ప్రముఖులు తుమ్మూరు రవీంద్రబాబు, గోపాలరావు, కేసర రాంబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరావు, ఇంద్రమ్మ కమిటీ మహిళా నాయకులు, కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# తెలంగాణ గ్రామర్ స్కూల్లో ఘనంగా రోబోటిక్స్ కార్యక్రమం

**కల్లూరు, జులై 14, ప్రభాతవార్త**



తెలంగాణ గ్రామర్ స్కూల్, కల్లూరులో రోబోటిక్స్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కల్లూరులో మొట్టమొదటిసారిగా విద్యార్థులకు రోబోటిక్స్ విద్యను అందిస్తున్న పాఠశాలగా తెలంగాణ గ్రామర్ స్కూల్ నిలిచింది. ఈ కార్యక్రమానికి ఛైర్మన్ ఎస్.కె. జానిమియా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పి. చందర్‌రావు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లా డుతూ, రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంపొందుతాయని తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోబోటిక్స్ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షి ంచారు. అందరూ ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేయగా, కార్యక్రమం అత్యంత ఘన విజయవంతమైంది. తెలంగాణ గ్రామర్ స్కూల్, కల్లూరు విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక ఆధారిత విద్యను అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## కల్లూరు సిహెచ్‌సిలో ఆదర్శంగా డాక్టర్ రమేష్ సేవలు

### రోగులకు ఇచ్చే ఆహారాన్ని స్వయంగా పరీక్షి ంచి,

### తాను కూడా తింటున్న సూపరింటెండెంట్

**కల్లూరు, జులై 14, ప్రభాతవార్త**

మానవత్వానికి, వైద్య సేవలకు నిదర్శనంగా నిలుస్తున్నారు కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించే ఆహారం నాణ్యతగా ఉందా లేదా అని ప్రతిరోజు స్వయంగా పరీక్షి స్తున్నారు. అంతేకాదు, రోగులకు ఇచ్చే అదే ఆహారాన్ని తాను కూడా తింటూ రోగులకు ధైర్యం చెప్తున్నారు.



మనం రోగులకు ఏం పెడుతున్నామో, అదే మనం తినాలి అనేది ఆయన సిద్ధాంతం. గత కొంతకాలంగా కల్లూరు సిహెచ్ సి లో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. పరిశుభ్రత పాటించడం, మందుల సక్రమ సరఫరా వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయన ఈ చర్య పట్ల స్థానికులు, రోగుల బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. " డాక్టర్ గారు మాలో ఒకరిలా ఉంటున్నారు . ఆయన సేవలు అద్భుతం అని రోగులు కొనియాడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి అధికారులు ఉంటే ప్రజలకు వైద్యంపై నమ్మకం మరింత పెరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు కొడిశాన బాబురావు మృతి

**కల్లూరు, జులై 14, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరుడు కొడిశాన బాబురావు మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా చెన్నూరు, రావికంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి అకాల మరణాన్ని చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.






## మున్సిపల్ ఆవరణలో మొక్కలు నాటిన చైర్ పర్సన్

**సత్తుపల్లి జులై 14 ప్రభాత వార్త**



సత్తుపల్లి మున్సిపాలిటీ ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జలశక్తి అభియాన్, క్యాచ్ ద రైన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, కమిషనర్ కే నరసింహం, ల ఆధ్వర్యంలో వారి సిబ్బంది జల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తో జలశక్తి అభియాన్ సంబంధించి జల ప్రతిజ్ఞ అందరి చేతులతో చేపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సురేష్, టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, దిలీప్ కుమార్, సీనియర్ అకౌంటెంట్, మెప్మా సిసి, వై సుజాత, ఆర్.వి ప్రసాద్ ,కార్యాలయ సిబ్బంది డ్వాక్రా గ్రూప్ మహిళలు హాజరైన వారిలో ఉన్నారు.

## సిహెచ్ పిడివై జిఎంగా సాయినాథ్

### అభినందించిన ఐఎన్టీయూసీ నేత కోటేశ్వరావు



**సత్తుపల్లి జూలై 14 ప్రభాత వార్త** సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిహెచ్పి) డిప్యూటీ జనరల్ మేనేజర్ గా సాయినాథ్ జాయిన్ అయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన సోమశేఖర్ సత్తుపల్లి ఏరియా ఇంజనీరు గా బదిలీ కావటంతో ఆ స్థానంలో సాయినాథ్ బాధ్యతలు స్వీకరించారు. జలగం వెంగళరావు సిహెచ్ పి డిప్యూటీ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన సాయినాధుని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వారి బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని చాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళి కృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్రాక్ బాబు, బ్రాంచ్ నాయకులు వేణు నాథ్ , యశ్వంత్ రెడ్డి జెవిఆర్ సిహెచ్ ఫిట్ సెక్రటరీ నగేష్, రమేషు, ఇక్బాల్, డిఎల్ ఆర్ ఇన్చార్జి సుభాని, శీను, ఐఎన్టీయూసీ నాయకులు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలో బోధనలు ప్రారంభం

**కల్లూరు, జులై 14, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ఆరు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ బోధనలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని మర్లపాడు, కొత్త బోడి మల్లె, అంబేద్కర్ నగర్, నారాయణపురం ,చిన్న కోరుకొండి ,కల్లూరు లలో ఆరు పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్ ఆయాలు మొత్తం 12 మంది ఎంపికై విధుల్లో చేరినట్లు ఎంఈఓ పొదిల పద్మ తెలిపారు. గత నెలలో మండల కమిటీ తహసిల్దార్ బ్రహ్మేశ్వరరావు ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంఈఓ ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూలకు 242 మంది హాజరు కాగా 12 మందిని ఎంపిక చేసి పెంపకైనట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో చేరారు 4 సంవత్సరముల నుంచి ఐదు సంవత్సరాలు లోపు చిన్నపిల్లలకు విద్యాబోధన చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.



# డొల్లతనానికి చేతి పూతలు..!!

**తురకగూడెం సైడ్ డ్రైన్ నిర్మాణానికి కూలీలతో ప్యాచ్‌ల సరిచేతలు.**

**. కన్నెత్తి చూడని అధికారులు**

**సైడ్ డ్రైన్ పనుల్లో విస్తుపోయే నిజాలు**

**బిల్లులు ఎలా చేసుకోవాలో తెలుసు అంటున్న గుత్తేదారు..**

**రూ.40లక్షల విలువైన అభివృద్ధి పనులపై అధికారుల అలసత్వమెందుకో..?**

కూసుమంచి, జూలై14 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో తెలంగాణ ప్రజాప్రభుత్వం మంజూరు చేసిన రూ.40లక్షల పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. పనులు నిర్వహించే గుత్తేదారు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తుంటే తన సమక్షంలోనే గతంలో వాడొద్దు అని పక్కన పెట్టిన మట్టిని ప్రస్తుతం తానే వాడమని చెప్పామని చెబుతున్న ఏఈ అఖిల్ వాఖ్యలు డొల్లతనానికి అద్దంపడుతున్నాయి. నాణ్యత ప్రమాణాలు ప్రత్యక్షంగా దగ్గరుండి పర్యవేక్షించాల్సిన సదరు అధికారే తానే వాడమన్నామని చెప్పడం గుత్తేదారుకు, అధికారికి ఉన్న బాండింగ్ అర్థం అవుతుందనే చర్చ మండలవ్యాప్తంగా జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో అధికారులే సలహా ఇచ్చారో ఏమో కానీ..గుత్తేదారు తన డొల్లతనం బయటపడుతుందని కూలీలను కేటాయించి ప్రత్యేకంగా తయారు చేయించిన ఇసుక, సిమెంట్ మెటీరియల్ తో సైడ్ డ్రైన్ మొత్తం చేతితో పూతలు పూయించే పనికి పూనుకున్నాడు. అధికారుల సలహాతోనే పూతలా..!!?సైడ్ డ్రైన్ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ప్రభాతవార్త పూర్తి ఆధారాలతో జిల్లా అధికారుల గమనంలోకి తీసుకెళ్లడంతో ఉలిక్కిపడ్డ సదరు గుత్తేదారు మండల అధికారుల, సంబంధిత ఏఈ అఖిల్ సలహా మేరకు డ్రైన్ మొత్తం ఎక్కడ ప్యాచ్



లు కనిపించకుండా చేతి పూతలు పూయిస్తున్నారని చర్చ మొదలైంది. ఏది ఏమైనా క్వాలిటీ కంట్రోల్ అధికారులు తక్షణమే గుత్తేదారు చూపించిన దగ్గరకాకుండా వారి ఇష్టానుసారం శ్యాంపిల్ సేకరించి నాణ్యత ధ్రువీకరించాలని గ్రామప్రజలు, మండలప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో పర్యవేక్షణ ఎక్కడ..?మండలవ్యాప్తంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వంనుంచి కోట్లరూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు నిర్వహిస్తుంటే సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయానికే పరిమితమవుతున్నారనే విమర్శలు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికైనా మండలవ్యాప్తంగా నిర్వహించబడుతున్న అభివృద్ధిపనులు మండలపరిషత్ అభివృద్ధి అధికారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి, గుత్తేదారుల ఆటలు కట్టించాలని, కాసులకు కక్కుర్తి పడే ఇంజినీరింగ్ అధికారులపై తగుచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## సర్ ప్రక్రియపై కలెక్టర్ ప్రశంసలు.



కూసుమంచి, జూలై 14 (ప్రభాతవార్త) :

మండలంలో సర్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రశంసలు కురిపించారు. మంగళవారం సర్ ప్రక్రియను తహసీల్దార్ డీ సైదులు, సూపర్ వైజర్ల సమక్షంలో నిర్వహిస్తున్న ఓటర్ మ్యాపింగ్ ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలోని 186వ బూత్ లో ఇంటింట సర్వేచేస్తున్న సిబ్బంది వద్దకు వెళ్లి పలు సూచనలు చేశారు. .సిబ్బంది చాలా చక్కగా చేపడుతున్నారని, త్వరగా పూర్తి చేసి ఆదర్శవంతంగా నిలవాలని ప్రశంసించారు.తహసీల్దార్ సైదులును అభినందించారు. ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి ఒక్కరి ఎన్యూమరేషన్ దరఖాస్తు తీసుకుని ఆన్ లైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులుతో పాటు, ఆర్ ఐ రాము, సిబ్బంది తంగెళ్ల చంద్రయ్య, బండారుపల్లి రామరాధాకృష్ణ, వార్డు సభ్యులు, బీఎల్వో వరలక్ష్మి, సాగర్ పాల్గొన్నారు.

## మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన.

.కూసుమంచి, జూలై 14 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మంగళవారం పాల్గొన్నారు. కూసుమంచి శివారులో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని, మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాలల భవనాలను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్ లను ఆదేశించారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. కాగా విద్యార్థులు తమకు నీటి సమస్య ఉందని కలెక్టర్ కు తెలిపారు. కాగా వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అనంతరం జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కూసుమంచి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగే సర్ ప్రక్రియను పరిశీలించారు.

## జోన్ 4 పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లాకు పతకాల పంట

**పతకం అందుకున్న పేట సిఐ నాగరాజు**

**అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు**



అశ్వారావుపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త:

జోన్4 పోలీస్ డ్యూటీ మీట్ 2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 పతకాలు వరించాయి. 3 స్వర్ణ, 7 రజత, 2 కాంస్య పతకాలతో మొత్తం 12 పతకాలు సాధించిజిల్లా ప్రతిష్ఠను చాటారు. వీరిలో కొత్తగూడెం 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. కరుణాకర్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, ఫింగర్ ప్రింట్స్ విభాగాల్లో 2 స్వర్ణ పతకాలు, ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజత పతకం, ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్కేనాగుల్‌మీరా నార్కోటిక్ డాగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు రెడ్డి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో,ఇల్లందు ఎసఐ కె. ఉమా దర్యాప్తు ఆధారిత ఫోటోగ్రఫీ విభాగంలో, ఐటీ కోర్ పీసీ కె. నరేష్ ప్రోగ్రామింగ్ సామర్థ్య విభాగంలో, చెర్ల పీసీ ఎస్. అయ్యప్ప పోలీస్ ఫోటోగ్రఫీ విభాగంలో, ఏఆర్ పీసీ కె. మహేష్ ట్రాకర్ డాగ్ విభాగంలో రజత పతకాలు సాధించారు. బూర్గం పాడు డబ్ల్యూపీసీ బి పావని పోలీస్ అబ్జర్వేషన్ విభాగంలో రజత పతకం, పోలీస్ పోర్ట్రెయిట్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పతక విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో పోలీస్ డ్యూటీ మీట్‌లలో ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు పురస్కారాలు పంపిణీ

మంథని ప్రభాతవార్త:

శ్రీ సీతారామ సేవా సదన్ కార్యాలయంలో విద్యార్థులకు పురస్కారాలు, గురువందన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థు లకు మొత్తం రూ 80 వేల విలువగల ఉపకార వేతనాలు అందజేశారు. ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు రూ. లక్ష రూపాయలు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమానికి శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు నారాయణ గురుజీ, రాఘవేంద్రచార్య, సంస్థ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు, సుబ్బారావు, మట్ట కాశం, అలిపిరి మహేష్, శ్రీ సీతారామ సేవ సదన్ కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కోశాధికారి సాంబశివరావు, ఆర్థిక సలహాదారు హరి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు, టార్పాలిన్ ఇళ్ల పై సర్వే



నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గుడిసెలు, టార్పాలిన్ కప్పుకున్న ఇళ్లలో నివసించే వారి వివరాల పై మంగళవారం రాయగూడెం, చెరువుమాధారం గ్రామాలలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య ఇంటింటా సర్వే ప్రారంభించారు. క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ఇళ్లల్లో వారు ఎన్ని ఏళ్లుగా నివాసం ఉంటున్నారు, వారు ఎల్1 జాబితాలో కాకుండా ఎల్2 లో ఎందుకు నమోదైయ్యారు. అందుకు గల కారణాలు ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు గుడిసెలు, టార్పాలిన్ కప్పిన ఇళ్లలో ఉంటున్న వారి వివరాలను సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. మండలం లోని అన్ని గ్రామాలలో సర్వే చేపట్టి నివేదికను జిల్లా అధికారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీత్లా సంబరాలు



నేలకొండపల్లి, జులై 14 ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా బంజారా గిరిజన తండాల్లో మంగళవారం శీత్లా పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తమ గ్రామ దేవత అయిన శీత్లా భవాని మాతకు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ నైవేద్యాలు సమర్పిం చారు. వర్షాకాలంలో పశువులు వ్యాదుల బారిన పడకుండా ఉండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తండా సుభిక్షంగా ఉండాలని, తండ వాసులంతా ఆయురా రోగ్యాలతో ఉండాలని శీత్లా భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ రోజున గిరిజనులు ధాన్యపు గింజలతో వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించడం అనాది నుండి ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. పూజ కార్యక్రమం అనంతరం డప్పు దరువుల నడుమ బంజారా మహిళలు, పురుషులు తమ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, ఆట పాటలతో ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో చెరువు మాదారం మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధా కృష్ణమూర్తి, పెద్దలు గోబ్రియా నాయక్, భూక్య సితియా నాయక్, తేజావత్ మోహన్ రావు, మల్లికార్జునరావు, తేజావత్ కోటేశ్వరరావు, రమణ, మహిళలు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నా భూమిని నాకు ఇప్పించండి సారూ...

**!ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలి**

నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:



నా భూమి నాకు ఇప్పించాలని కోరుతూ మంగాపురంతండాకు చెందిన మహిళా రైతు ధీరావత్ పుష్పావతి మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్ కు ఆమె వినతి ప్రతంను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళా రైతు ధీరావత్ పుష్పావతి మాట్లాడుతూ మంగాపురంతండా గ్రామం లోని తమకు చెందిన 2 కుంటల భూమిని పక్క రైతు ఆక్రమించుకున్నారని మండల తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసామని చెప్పారు. అధికారుల సూచన మేరకు ఇరువర్గాల వారు డిజిటల్ సర్వే చేయించామని సర్వే లో 2 కుంటలు సదరు రైతు భూమిలో ఎక్కువగా ఉందని నిర్ధారించారని పేర్కొన్నారు. కానీ సంబంధిత అధికారులు తన భూమిని అప్పగించే విషయంలో పట్టించుకోవటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందిన భూమిని తమకు అప్పగించాలని అదే విధంగా ఆక్రమించిన సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అధికారులు తమకు న్యాయం చేయకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని, అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఆమె తెలిపారు.

# ఫోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేసి అభియోగపత్రాన్ని నిర్ణీత గడువులోగా న్యాయస్థానంలో సమర్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ అధికారుల నేరసమీక్ష సమావేశం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...నేర విచారణలో నిందితులకు శిక్షల శాతం పెరగడం అత్యంత ముఖ్యమని, దీనికోసం పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, పోలీసు ప్రాసిక్యూషన్ సమన్వయం అవసరమన్నారు. కొత్త చట్టాల ప్రకారం నిర్ణీత గడువులోగా ట్రయల్ పూర్తి చేయాలని, సాక్షులు భయపడకుండా భరోసా కల్పిస్తూ...న్యాయస్థానానికి హాజరయ్యేలా చూడాలన్నారు. ఎన్డీపీఎస్ కేసులో న్యాయస్థానంలో నేరాన్ని రుజువు చేయడానికి ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి / మాదకద్రవ్యాల స్వభావం, పరిమాణాన్ని శాస్త్రీయంగా నిర్ధారించే ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నివేదిక ప్రధాన ఆధారమని అన్నారు. అదేవిదంగా జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టడానికి స్పెషల్ దృష్టి పెట్టాలని, ఈగల్ బృందాలు, టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల సమన్వయంతో మూలలను కనిపెట్టాలని అన్నారు. వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. చోరీల నివారణకు, దొంగిలించబడిన సొత్తును బాధితులకు తిరిగి అప్పగించడానికి పోలీసులు సాంకేతికతను ఉపయోగిస్తూ రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలాని, నిందితుల గుర్తింపు, రికవరీ వేగవంతం చెయాలన్నారు. విచారణలో భాగంగా ప్రతి కేసు ను సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ సాక్ష్యాలను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ...నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే..ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పోలీసింగ్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శాంతిభద్రతలు, నేరాల ధోరణి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లు లేదా బ్లాక్ స్పాట్‌లలో ప్రాణనష్టాన్ని నివారించడానికి రోడ్డు భద్రతా చర్యలు, ఇంజనీరింగ్ మార్పులు, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణలు చాలా ముఖ్యన్నారు. ప్రమాదకర మలుపులు, కూడళ్ల వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబిల్ స్ట్రిప్స్, గరిష్ఠ వేగపరిమితి సూచికలు పెట్టడం, రాత్రి సమయంలో స్పష్టత కోసం సోలార్ లైట్లు, వీధి దీపాలు మెరుగుపరచడం. గుంతలను పూడ్చడం, జారుడు రోడ్లకు తగిన గుర్తులు వేయడం వంటి చర్యలు సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, ఫణిందర్, నర్సింహారావు, సర్వర్, సత్యనారాయణ, సాంబరాజు పాల్గొన్నారు.

# కల్తీ కేకులు.. తింటే ఖతమే..!!

**ప్రజల ప్రాణాలతో బేకరీలు చెలగాటం**

**కూల్ కేకులు తిని భార్య, భర్త వాంతులు.. విరోచనాలు**

**గతంలో సైతం బేకరీలలో కల్తీ తినుబండారాలు తిని పలువురి అస్వస్థత**

**కాలం చెల్లిన తినుబండారాలను ఫేమస్‌గా విక్రయాలు**

**కల్తీ తినుబండారాలపై ప్రశ్నిస్తే బుకాయింపులు పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**లోపాయి కార ఒప్పందాలే తనిఖీలకు తిలోదకాలా?**

ఇల్లందు, ప్రభాతవార్త

పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఇష్టంగా తినే కేకులు, బ్రెడ్‌లు, బిస్కెట్లు, పఫ్‌లు, క్రీమ్ రోల్స్, కూల్ కేకులు వంటి బేకరీ ఉత్పత్తులు ఇప్పుడు ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, కాలం చెల్లిన తినుబండారాలకు కొత్త ప్యాకింగ్, కొత్త లేబుళ్లు వేసి విక్రయిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లాభాల కోసం కొందరు బేకరీ యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### ప్రజల ప్రాణాలతో బేకరీలు చెలగాటం

నిత్యం వందలాది మంది కొనుగోలు చేసే బేకరీ ఉత్పత్తుల్లో నాణ్యత లేకపోవడం, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, నిల్వ విధానాల్లో నిరక్ష్యం కారణంగా వినియోగదారుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు ఎక్కువగా తినే క్రీమ్ కేకులు, చాక్లెట్ పదార్థాలు సరైన శీతలీకరణ లేకుండా గంటల తరబడి ఉంచుతున్నట్లు చెబుతున్నారు.

### కూల్ కేకులు తిని భార్య, భర్త వాంతులు.. విరోచనాలు




సోమవారం రాత్రి పట్టణంలోని ఒక బేకరీలో కూల్ కేకులు తిని వల్లపు ఎల్లయ్య దంపతులు కూల్ కేక్ తిన్న అనంతరం వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురైన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వైద్యుల వద్ద చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎల్లయ్య తెలిపారు. ఈ ఘటనతో బేకరీల్లో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతపై ప్రజల్లో ఆందోళన పెరిగింది. గతంలో సైతం కల్తీ తినుబండారాలతో అస్వస్థ ఇది మొదటిసారి కాదని స్థానికులు చెబుతున్నారు. గతంలో కూడా కాలం చెల్లిన లేదా నాణ్యతలేని బేకరీ ఉత్పత్తులు తిని పలువురు అస్వస్థతకు గురైన సంఘటనలు జరిగినప్పటికీ, వాటిపై సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు.

### కాలం చెల్లిన తినుబండారాలను ఫేమస్‌గా విక్రయాలు

కాలం చెల్లిన కేకులు, బ్రెడ్‌లు, బిస్కెట్లు, ఇతర తినుబండారాలపై ఉన్న తేదీలను మార్చడం లేదా కొత్త ప్యాకింగ్‌లో విక్రయించడం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు పేరును నమ్మి కొనుగోలు చేస్తుండగా, నాణ్యత విషయంలో మాత్రం మోస పోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ తినుబండారాలపై ప్రశ్నిస్తే బుకాయింపులు నాణ్యతపై లేదా గడువు తేదీపై ప్రశ్నించిన వినియోగదారులకు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా, వివిధ కారణాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్నిసార్లు వినియోగదారులపైనే తప్పు నెట్టే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని చెబుతున్నారు.

### పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు

ఆహార భద్రతా నిబంధనలను అమలు చేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు బేకరీలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీలు లేకపోవడంతో కొందరు నిర్వాహకులు నిబంధనలను పట్టించు కోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### లోపాయి కార ఒప్పందాలే తనిఖీలకు తిలోదకాలా?

బేకరీలపై చర్యలు లేకపోవడం, ఫిర్యాదులు వచ్చినా స్పందన కనిపించకపోవడంతో అధికారులు, నిర్వాహకుల మధ్య ఏవైనా లోపాయి కార ఒప్పందాలు ఉన్నాయా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు బహిరంగంగా విక్రయమవుతున్నప్పటికీ, సంబంధిత శాఖల నుంచి కఠిన చర్యలు లేకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల డిమాండ్ బేకరీల్లో విక్రయించే అన్ని ఆహార పదార్థాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, గడువు ముగిసిన లేదా నాణ్యతలేని తినుబండారాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి ఉత్పత్తిపై తయారీ తేదీ, గడువు తేదీ స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే బేకరీల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# సీతారామ లింక్ కెనాల్ భూసేకరణ సర్వే వేగవంతం చేయాలి

## కలెక్టర్ అంకిత్

**ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి**

**విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించాలి**

**చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

చంద్రుగొండ, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులు, మద్దుకూరు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముందుగా తిప్పనపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులను పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి గ్రామ పరిధిలో మొత్తం 70 ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రతిరోజూ సుమారు 15 ఎకరాల మేర సర్వే చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి భూ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం మద్దుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, డిజిటలైజేషన్, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 65 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారులు వివరించగా, మిగిలిన ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డిజిటలైజేషన్ చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడి నుంచి చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న సాంబార్ పలుచగా ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, యూనిఫాంల పంపిణీపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యార్థి వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పోషకాహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వరరావు, ఎంపీడీవో అశోక్, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.